**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 28-09-2025 సంపుటి : 11 సంచిక : 229 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# శక్తివంతమైన వ్యవస్థగా బిఎస్ఎన్ఎల్

**మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు**

**ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం**

**టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా**

**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు**



విజయవాడ,సెప్టెంబర్27: బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు-ందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ- కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు.

# రూ.60,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ



విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను శనివారం నాడు ప్రారంభించారు. టెలి కమ్యూనికేషన్లు, రైల్వేలు, హైయర్ ఎడ్యుకేషన్ వంటి రంగాలు ఇందులో ఉన్నాయి.దేశవ్యాప్తంగా 8 ఐఐటీ (ఎమెబ)ల విస్తరణకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ఐఐటీల్లో వచ్చే నాలుగేళ్లలో 10,000 మంది కొత్త స్టూడెంట్లకు సీట్లు లభించనున్నాయి. గుజరాత్‌లోని సూరత్ జిల్లా ఉధనాతో బెర్హాంపూర్‌ను కలిపే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. రూ. 1,400 కోట్లతో నిర్మించిన 34 కిలోమీటర్ల కోరాపుట్-బయిగూడ రైల్వే లైన్ డబ్లింగ్, 82 కిలోమీటర్ల మన్‌బార్-కొరాపుట్-గోరాపూర్ సెక్షన్‌ను ప్రధాని జాతికి అంకితం చేశారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ టెక్నాలజీతో నిర్మించిన 97,500కు పైగా 4-జి టెలికాం టవర్స్‌ను ప్రారంభించారు. రూ. 273 కోట్లతో సంబల్‌పూర్ సిటీలో నిర్మించిన 5 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు.ఒడిశాలో 2024 జూన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ప్రధాని మంత్రి పర్యటించడం ఇది ఆరోసారి. ఝార్సుగూడలో ఏడేళ్ల తర్వాత ఆయన పర్యటించారు. చివరిసారిగా 2018 సెప్టెంబర్ 22న ఒడిశాలో రెండో కమర్షియల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించేందుకు ఇక్కడికి వచ్చారు.

# వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు..

**లద్దాఖ్ హింసపై డీజీపీ ప్రకటన**



లెహ్: కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలనే డిమాండ్‌తో ఇటీవల నిరాహార దీక్ష జరిపిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్ తో సంబంధాలున్నాయని లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ శనివారంనాడు తెలిపారు. పొరుగుదేశాల్లో ఆయన జరిపిన పర్యటనలపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు.లెహ్‌లో నిరసనలను రెచ్చగొట్టారంటూ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం (ఔాం)కింద శుక్రవారంనాడు అరెస్టు చేశారు. అనంతరం రాజస్థాన్‌లోని జోథ్‌పూర్ సెంట్రల్ జైలుకు ఆయనను తరలించారు.డిజీపీ జామ్వాల్ శనివారంనాడు లెహ్‌లో జరిపిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాక్ ఇంటెలిజెన్స్ అధికారిని ఇటీవల పోలీసులు అరెస్టు చేసారని, అతను వాంగ్‌చుక్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపుతూ వచ్చారని ఆరోపించారు. 'సరిహద్దుల వెంబడి సమాచారాన్ని పంపుతున్న పాక్ పీఐఓని ఇటీవల మేము అరెస్టు చేసాం. అందుకు సంబంధించిన రికార్డులు మా దగ్గర ఉన్నాయి. ఆయన (వాంగ్‌చుక్) పాకిస్థాన్‌లో జరిగిన డాన్ ఈవెంట్‌కు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో కూడా పర్యటించారు. ఇవన్నీ అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి.

# సూపర్ సిక్స్‌లో ఆటో డ్రైవరలకు సాయం

**ఒక్కో డ్రైవర్ 15వేల నగదు అందచేత**

**దీపావళి కానుకగా 3లక్షల ఇళ్లు పూర్తి చేసి ఇస్తాం**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్27: వచ్చే నెల 4న సాయంత్రం 4గంటలకు రాష్ట్రంలోని 2.9లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ. 15వేల చొప్పున సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అర్హులైన ప్రతి ఆటో, క్యాబ్ డ్రైవర్‌ను ఆదుకుంటామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో హామీలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెండింగ్ చలాన్లు, ఫిట్‌నెస్ పత్రాలు క్లియర్ చేసుకున్న వారికీ ఆర్థిక సాయం అందిస్తాం. 1.34లక్షల మంది రైతులకు రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాం. అనేక పంటలకు మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నాం. ఆక్వా రైతులకు రూ. 990 కోట్లు- రాయితీ ఇచ్చాం. రాయలసీమలో హార్టీకల్చర్‌ను ప్రోత్సహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక 4.7లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. చిన్న పొరపాటు- కూడా



జరగకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. యువతకు ఉపాధి కల్పించడం మా ప్రభుత్వానికి టాప్ ప్రియారిటీ-. తమిళనాడులో ప్రభుత్వాలు మారినా అమ్మ క్యాంటీ-న్‌లు విస్తరించారు. కానీ, ఇక్కడ వైకాపా పాలనలో అన్న క్యాంటీన్లను లేకుండా చేశారు. మేం వచ్చాక 204 అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేశాం. భవిష్యత్తులో అన్న క్యాంటీ-న్ల సంఖ్య 271కి చేరుతుంది. ప్రతి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం పెట్టాలని చెప్పా.

# 16న ప్రధాని మోడీ రాక

**కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ**



అమరావతి,సెప్టెంబర్27: ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

# ఎపి శాసనమండలి నిరవధిక వాయిదా

**పలు బిల్లులకు ఆమోదం తెలిపిన సభ**

అమరావతి,సెప్టెంబర్27: ఏపీ శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. అంతకుముందు ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు- చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు- వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీ-ల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల




నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, -టె-న్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ- కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

# అమరావతికి బ్రాండ్ సీఎం చంద్రబాబు: నందమూరి బాలకృష్ణ




అమరావతి, సెప్టెంబరు 27 : అమరావతి కి బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నటుడు, తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఏపీ దేశ పటంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని నొక్కిచెప్పారు. ఏపీలో ఆర్థిక సమస్యలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) విజయవాడ ఉత్సవ్-2025 లో భాగంగా గొల్లపూడిలో ఎగ్జిబిషన్‌ను బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించారు.విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆశీస్సులు, కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. 46 రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. 11 రోజుల పాటు కనక దుర్గమ్మను వివిధ రూపాల్లో అలంకరిస్తారని వివరించారు. కళకు చావు లేదని.. కళలను నేటి తరానికి చాటి చెప్పాలని ఉద్ఘాటించారు. కూచిపూడి, తోలు బొమ్మలు కృష్ణా జిల్లాలో ప్రాచుర్యం పొందాయని వ్యాఖ్యానించారు. సినిమాలకు రాజధాని విజయవాడ అని నొక్కిచెప్పారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతోమంది తోడ్పడ్డారని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. అమరావతిలో నిర్మించే హాస్పిటల్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

## కామినేని శ్రీనివాస్, బాలకృష్ణ వ్యాఖ్యలు అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగింపు

అమరావతి , సెప్టెంబరు 27 : సినిమా నటులకు అవమానం జరిగిందని డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ (ంఖ ంబబవఎశ్రీఎ)లో చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవడంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వివాదానికి మూలమైన కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలను రికార్డుల నుంచి ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తొలగించారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ విషయంలో సీనియర్ ఎమ్మెల్యేలు కూడా మద్దతు పలికారు. ఇద్దరూ ఎమ్మెల్యేల వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు జనసేన ఎమ్మెల్యేలకు సమాచారం ఇచ్చారు అసెంబ్లీ అధికారులు.

# సంపాదకీయం

ఆదివారం 28-09-2025

## లేహ్ లో ఏం జరుగుతోంది..

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు."ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు" అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది."సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు."ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు" అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, "ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు" అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు.''తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు""చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం" అని జనరల్ హుడా వివరించారు."లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం" అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే."మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం.

# ట్రంప్ ను లైట్ గా తీసుకుంటున్న దేశాలు



న్యూయార్క్, సెప్టెంబర్ 27, ఐక్యరాజ్యసమితి (యూఎన్) జనరల్ అసెంబ్లీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. 2025 సెప్టెంబర్ 23న జరిగిన ఈ ప్రసంగంలో ట్రంప్ తన దేశ జాతీయత, స్వయం సమృద్ధి, ఇతర దేశాల విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది అంతర్జాతీయ సహకారానికి సవాలుగా మారింది, ఎందుకంటే ప్రపంచ నాయకులు ఈ ప్రస్తావనలకు మౌనంగా లేదా వ్యతిరేకంగా స్పందించారు. ఈ ప్రసంగం ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానాన్ని మరింత బలపరిచింది, కానీ ఇది గ్లోబల్ ఎకానమీ, డిప్లొమసీలో కొత్త ఉద్రిక్తతలను రేకెత్తించింది.ట్రంప్ 2018లో ప్రస్తావనలకు నవ్వులు వినిపించినప్పటికీ, 2025లో దళారులు మాత్రమే కనిపించాయి. ట్రంప్ తన ప్రసంగాన్ని మొదలుపెట్టేటప్పుడే టెలిప్రాంప్టర్, ఎస్కలేటర్ సమస్యలు తలెత్తాయి. వాటిగురించి జోక్ చెప్పి కొంత హాస్యాన్ని రేకెత్తించారు. అయితే, తర్వాత అతి తీవ్రమైన భాగాల్లో ? యూరప్ మైగ్రేషన్ విధానాలు 'ఓపెన్ బోర్డర్స్ ఎక్స్‌పెరిమెంట్'గా విమర్శించడం, క్లైమేట్ చేంజ్ ప్రెడిక్షన్లను 'స్టూపిడ్ పీపుల్' చేసినవిగా తప్పుబట్టడం ? డెలిగేట్లు మౌనంగా కూర్చున్నారు. బాడీ లాంగ్వేజ్ నిపుణుల ప్రకారం, ఈ మౌనం ట్రంప్‌ను తీవ్రంగా తీసుకోవడానికి మరింత ప్రాముఖ్యత ఇచ్చింది, కానీ అదే సమయంలో అసౌకర్యాన్ని కూడా వ్యక్తం చేసింది. ట్రంప్ తన పాలనలో 'సెవెన్ వార్స్'లను ఆపేశానని ప్రకటించారు. యూఎన్ సహాయం లేకుండానే అని వాదించారు. ఇది యూఎన్‌ను 'ఫెక్లెస్' సంస్థగా చిత్రీకరించింది. యూరోపియన్ లీడర్లు, ముఖ్యంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రాన్, ఈ విమర్శలకు 'ఎక్స్‌సెసివ్' అని స్పందించారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు క్లైమేట్ క్రైసిస్‌ను 'గ్లోబల్ థ్రెట్'గా పేర్కొన్నారు. ఈ స్పందనలు ట్రంప్ విధానాలు అంతర్జాతీయ సమూహాల్లో ఎంతో దూరంగా ఉన్నాయో చూపించాయి. ఫలితంగా యూఎన్ వేదిక ట్రంప్‌కు సవాలు విసిరే ప్లాట్‌ఫారమ్‌గా మారింది. ఇతర నాయకులు సహకారం కంటే వ్యతిరేకతను చూపించారు.ట్రంప్ ప్రసంగం తర్వాత, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రంప్ విమర్శలకు సూక్ష్మంగా స్పందిస్తూ, ఆయన గ్లోబల్ ఎథిక్స్, సమానత్వం, గౌరవం అవసరాన్ని బలపరిచారు. ప్రపంచ నాయకులు తమ అధికారాన్ని స్వయం గౌరవం కోసం కాకుండా, ప్రజల సేవకు ఉపయోగించాలని రిప్లర్‌గా చెప్పారు. ఇది ట్రంప్ వంటి 'నేషనలిస్ట్' విధానాలకు పరోక్ష విమర్శగా మారింది. సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని దిశానిర్దేశం చేసింది. ఈ ప్రసంగం ముస్లిం దేశాల లీడర్ల మధ్య ఒక కొత్త అలయన్స్‌ను సూచించింది. టర్కీ అధ్యక్షుడు రెజెప్ తైయిప్ ఎర్డోగాన్‌తో కలిసి, ఇది ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా ఒక యూనైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పరచడానికి దారితీసింది. ప్రబోవో ప్రసంగం యూఎన్ విలువలను పునరుద్ధరించడానికి ప్రేరణగా నిలిచింది, ప్రపంచంలో సహకారం, సమానత్వం లేకుండా శాంతి సాధ్యం కాదని హైలైట్ చేసింది.ఈ యూఎన్ సమ్మిట్ సందర్భంగా, భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం భారత?అమెరికా సంబంధాలు, దేశాభివృద్ధి చర్యలపై దృష్టి సారించింది. మోదీ పాలనలో ఆర్థిక రంగ అభివృద్ధి, 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్మిక విధానాలు, గవర్నమెంట్ డిప్లొమసీని ప్రశంసించారు. భారతదేశం తన అనుగుణ ఆర్థిక మార్పుల ద్వారా ప్రపంచంలో ఎదుగుతున్నట్లు చెప్పారు. అయితే, ట్రంప్ విధానాలు ఈ సంబంధాలకు సవాలు విసిరాయిమోదీ?ట్రంప్ మధ్య మునుపటి 'బ్రోమాన్స్' ఇప్పుడు టారిఫ్ వివాదాలతో దెబ్బతిన్నది. 2025 జులైలో ట్రంప్ భారత ఎగుమతులపై 25% టారిఫ్ విధించారు, ఇది రష్యన్ ఆయిల్ కొనుగోళ్లు, యూఎస్ గూడ్స్‌పై భారత టారిఫ్‌ల కారణంగా 50%కి పెరిగింది. ఇది భారత జీడీపీకి 0.8% దెబ్బ తీస్తుందని అంచనా. మోదీ 'హెవీ ప్రైస్' చెల్లిస్తానని చెప్పి, ఫార్మర్స్, డెయిరీ సెక్టా?టర్లను రక్షించాలని నిర్ణయించారు.అమెరికా?భారత వ్యాపారం 500 బిలియన్ డాలర్ల లక్ష్యంతో ముందుకు సాగుతున్నప్పటికీ, ఈ టారిఫ్‌లు ఎగుమతులను ప్రభావితం చేస్తాయి. భారత్ హెచ్?1బీ వీసాలపై కూడా ఒత్తిడి ఎదుర్కొంటోంది. మోదీ ప్రసంగంలో ఈ సవాళ్లను ఎదుర్కొని, భారత్ స్వయం సమృద్ధికి దృష్టి పెట్టాలని సూచించారు. ఇది భారత ఆర్థిక విధానాల్లో మార్పులకు దారితీస్తోంది.యూఎన్ సమ్మిట్ సందర్భంగా, ప్రపంచ దేశాల మధ్య అధికార మార్పులు, టారిఫ్ విధానాలు చర్చనీయాంశాలుగా మారాయి. భారత్ జియోపాలిటిక్స్‌లో ఎదుగుతున్నది, చైనా?రష్యా సంబంధాల మధ్య సమతుల్యత పాటిస్తూ యూఎన్, అమెరికాతో అనుసంధానం చేసుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు భారత్‌ను రష్యా, చైనాతో దగ్గర చేయడానికి దోహదపడతాయి.జియోపాలిటిక్స్‌లో భారత్ అమెరికా?ఐరోపా అలయన్స్‌లలో చేరాలని ప్రయత్నిస్తోంది, కానీ రష్యన్ ఆయిల్ కొనుగోళ్లు కారణంగా టెన్షన్లు పెరుగుతున్నాయి. యూఎన్‌లో మోదీ ప్రసంగం గాజా, ఉక్రెయిన్ వివాదాల్లో భారత్ 'మల్టీ?అలైన్‌మెంట్' విధానాన్ని హైలైట్ చేసింది. టారిఫ్‌లు దేశాల మధ్య వ్యాపార రాజకీయాల్లో మార్పులు తీసుకొస్తున్నాయి ? భారత్ బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలతో పోటీ పడాల్సి వస్తోంది. భవిష్యత్తులో, భారత్ యూరప్, ఇతర ఆసియా దేశాలతో ట్రేడ్ డీల్స్ పెంచి, ఈ సవాళ్లను ఎదుర్కొనాలి. యూఎన్ సమ్మిట్ ప్రపంచ రాజకీయాల్లో కొత్త డైనమిక్స్‌ను చూపించింది.

# తెలుగు రాష్ట్రాల్లో వానలే..వానలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది.. ప్రస్తుతం వాయుగుండం.. వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాల్లో కొనసాగుతోంది.. గడిచిన 6 గంటల్లో, గంటకు 10కిమీ వేగంతో కదిలిన వాయుగుండం.. ప్రస్తుతానికి పూరికి 60 కి.మీ. గోపాల్‌పూర్(ఒడిశా)కి 70కి.మీ.,కళింగపట్నం(ఏపీ)కి



180 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది.. మరికాసేపట్లో వాయుగుండం.. గోపాల్‌పూర్‌కు దగ్గరగా దక్షిణ ఒడిశా -ఉత్తరాంధ్ర తీరాలలో దాటనుంది. దీనికి తోడు తెలంగాణ ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్ర మట్టం నుండి 7.6 కి మీ మధ్యలో ద్రోణి కొనసాగుతోంది.. వాయుగుండం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ.. నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు అలర్ట్ జారీ చేసిందివాయుగుండం, ద్రోణి ప్రభావంతో శనివారం, ఆదివారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు తెలంగాణలోని హనుమకొండ, జనగాం, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసిందిఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈరోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.వాయుగుండం ప్రభావతో ఆంధప్రదేశ్ లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఇవాళ కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# రసవత్తరంగా జూబ్లీహిల్స్ బై పోల్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 27, తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్ కు చేరుకుంది. తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్దిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెక్ ఖరారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్ , బిజెపి వంతు.ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిసి అభ్యర్దినే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్దమైంది. ముందస్తు వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పుడు మిగిలింది బిసి అభ్యర్దిని ప్రకటించడం మాత్రమే. అయితే ఇక్కడే కాంగ్రెస్ కు అస్సలు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్దానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడ సామాజికవర్గం నుంచి మురళీ గౌడ్ పోటీపడుతున్నారు.జూబ్లీహిల్స్ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా మొత్తంగా 11 బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. ఈ మొత్తం ఉపకులాల్లో అధికంగా మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్ గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నియోజవర్గంలో బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్ రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగు సార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్దిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ట ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా చెప్పవచ్చు. బిజెపి సైతం తామేం తక్కువ కాదంటూ జూబ్లీహిల్స్ సీటు సొంతం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అభ్యర్థి ఎవరు అనేది ఓ క్లారిటీ రానప్పటికీ బిజెపి మాత్రం మా లెక్కలు మాకున్నాయంటూ దూసుకుపోతోంది. ఇలా సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే, బిసి నినాదం గెలుపు తెచ్చిపెడుతుందనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. ఈ నేపథ్యంలో రెండు దశాబ్దాల తరువాత జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య హోరాహోరీ పోరు రసవత్తరంగా మారింది.

## లోకల్ బాడీ ఎలక్షన్స్ అంతా రెడీ

హైదరాబాద్, సెప్టెంబర్ 27, తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో వాగ్దానం చేసిన ఈ బీసీ కోటా జీవో నెంబర్ 9 విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఈ షెడ్యూల్ విడుదలయ్యే అవకాశంఉందని అధికారులు తెలిపారు. ఈ లోపు అధికారులతోఎస్ఈసీ సమావేశం నిర్వహిస్తారు. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించింది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న బీసీ కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, అన్ని వర్గాలకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి.

డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% బీసీ కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా పరిషత్తులులో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిఖ చైర్మన్‌లు (31), జిఖఅలు (566), ఓఖఖ ప్రెసిడెంట్లు (566), ఓఖఅలు (5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000+) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవో జారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఫ్రస్టేషన్

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 27, వాస్తవానికి ఏ రాష్ట్రానికి అయినా సరే పరిశ్రమలు రావాలని అక్కడి ప్రభుత్వం కోరుకుంటుంది. పరిశ్రమల వల్ల ఉద్యోగాలు పెరుగుతాయి. ఉపాధి పెరుగుతుంది. ప్రభుత్వాలకు దండిగా ఆదాయం వస్తూ ఉంటుంది. కానీ అలాంటిది ఓ అధికార పార్టీ ఎమ్మెల్యే ఓ పరిశ్రమ మీద చిందులు తొక్కారు. అగ్గి మీద గుగ్గిలమయ్యారు. అవసరమైతే ఆ ఫ్యాక్టరీని కాలబెడతానని వార్నింగ్ కూడా ఇచ్చారు. ఆయన మాట్లాడిన మాటలు.. చేసిన హెచ్చరికలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.ఉమ్మడి పాలమూరు జిల్లా ముదిరెడ్డిపల్లి శివారు ప్రాంతంలో అరబిందో ఫ్యాక్టరీ ఉంది. ఈ సంస్థ ఇక్కడ ఔషధాలు తయారుచేస్తోంది. ఈ ఔషధాల తయారీ అనంతరం వ్యర్థజలాలను సమీపంలో ఉన్న రైతుల పొలాలలోకి డంప్ చేస్తోంది. యాజమాన్యం వ్యవహార శైలిపై అక్కడి రైతులు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలికి అనేక పర్యాయాలు ఫిర్యాదు చేశారు. ఇందులో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కూడా ఉన్నారు. ఆయన అనేక సందర్భాలలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ చర్యలు శూన్యం. దీంతో ఆయనలో ఓపిక నశించింది. ఫలితంగా నేరుగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. దీనికి సంబంధించి ఒక కీలక వీడియోను విడుదల చేశారు."నాకు ఓపిక నశించింది.

# టారిఫ్ ఎఫెక్ట్...

## వేగంగా ఇండియా అడుగులు

భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షాక్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవి భారత్‌ను మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయనున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి..మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నారు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# దేశవ్యాప్తంగా ఏబీవీపీ ఆధిపత్యం..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) దేశవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఘన విజయాలు సాధిస్తూ జాతీయవాద విద్యార్థి ఉద్యమంలో తన బలాన్ని చాటుకుంది. ఢిల్లీ యూనివర్సిటీ, జెఎన్‌యూ, పాట్నా యూనివర్సిటీ, హెచ్‌సీయూ వంటి ప్రముఖ విద్యా సంస్థల్లో ఏబీవీపీ గణనీయమైన సీట్లు గెలుచుకుంది. ఈ విజయాలు ఏబీవీపీ యొక్క సంస్థాగత బలం, అట్టడుగు స్థాయి నుంచి నిర్మించిన నెట్‌వర్క్, మరియు విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. అయితే, ఈ విజయాల మధ్యలో ఇతర విద్యార్థి సంఘాలు బలహీనపడుతున్న ధోరణి, తక్కువ పోలింగ్ శాతం, స్థానిక గ్రూపుల ఆవిర్భావం కొన్ని ఆందోళనలను కలిగిస్తోంది.ఏబీవీపీ దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో అసాధారణ విజయాలు సాధించింది. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రధాన సీట్లను గెలుచుకోవడంతోపాటు, అధ్యక్ష అభ్యర్థికి 16,000 ఓట్ల మెజారిటీ లభించడం సంస్థ యొక్క జనాదరణను సూచిస్తోంది. జెఎన్‌యూలో 23 కౌన్సిలర్ సీట్లను కైవసం చేసుకున్న ఏబీవీపీ, పాట్నా యూనివర్సిటీలో చరిత్ర సృష్టించింది. మైత్రి మృణాళిని అనే యువతి అధ్యక్ష స్థానాన్ని గెలుచుకోవడం ద్వారా పాట్నా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైంది. హెచ్‌సీయూ యూనివర్సిటీలో ఏబీవీపీ క్లీన్ స్వీప్ చేయడం, ఉత్తరాఖండ్, అసోం, బెంగాల్‌లోని కొన్ని యూనివర్సిటీల్లో విజయాలు సాధిం చడం దీని జాతీయ స్థాయి ప్రభావాన్ని చాటుతోంది. సేవాలాల్ విద్యార్థి సంఘంతో కూటమి కట్టడం ద్వారా ఏబీవీపీ తన వ్యూహాత్మక శక్తిని మరింత పెంచుకుంది.ఏబీవీపీ యొక్క విజయాల వెనుక దాని సంస్థాగత నిర్మాణం మరియు స్వతంత్ర ఎజెండా ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. సుమారు 50 లక్షల మంది సభ్యులతో, అట్టడుగు స్థాయి నుంచి సంస్థను బలోపేతం చేస్తూ, రాజకీయ పార్టీల కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, విద్యార్థి సంబంధిత సమస్యలపై దృష్టి సారించడం ఏబీవీపీ యొక్క విజయ రహస్యం.

బిహార్ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్ర లీకేజీ, నీట్–యూజీ అక్రమాలు, యూజీసీ నెట్ రద్దు, మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవకతవకలు, ఢిల్లీ టీచర్ సెలక్షన్ వివాదాలు వంటి సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతోంది. పరీక్షల్లో సౌకర్యాల కొరత, ఫలితాల ఆలస్యం, అనర్హులకు ఉద్యోగాలు వంటి అంశాలపై దాని ఉద్యమాలు విద్యార్థుల మద్దతును గెలుచుకున్నాయి.ఏబీవీపీ ఆధిపత్యం ఒకవైపు ఉండగా, ఇతర విద్యార్థి సంఘాలు బలహీనపడుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోంది. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వంటి సంస్థలు విద్యార్థి సమస్యలపై పోరాటంలో వెనుకబడ్డాయి. పాట్నా యూనివర్సిటీలో ఆర్జేడీ, జేడీయూ సంబంధిత సంస్థలు, పంజాబ్‌లో స్థానిక పార్టీల విద్యార్థి సంఘాలు పోటీ ఇవ్వలేకపోయాయి. ఎన్ఎస్‌యూఐ వంటి సంస్థలు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ అనుకూల వైఖరిని ప్రదర్శించడం వల్ల ఓటర్ల నమ్మకాన్ని కోల్పోయాయి. ప్రయాగరాజ్‌లో ఎన్ఎస్‌యూఐ ప్రభుత్వ భూముల విషయంలో ప్రభుత్వానికి అనుకూలంగా నిలవడంతో నోటాకన్నా తక్కువ ఓట్లు సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు, స్థానిక గ్రూపులు గెలుస్తున్నప్పటికీ, వీరిలో జాతీయ విద్యావ్యవస్థపై అవగాహన లేకపోవడం ఒక సమస్యగా కనిపిస్తోంది.విద్యార్థి సంఘ ఎన్నికల్లో తక్కువ పోలింగ్ శాతం మరో ఆందోళనకర అంశం. హెచ్‌సీయూ మినహా, ఎక్కడా 70% పోలింగ్ నమోదు కాలేదు. ఢిల్లీ యూనివర్సిటీలో 58%, పంజాబ్‌లో 55%, పాట్నా యూనివర్సిటీలో 50% కన్నా తక్కువ పోలింగ్ జరిగింది. ఈ తక్కువ ఓటింగ్ శాతం విద్యార్థులలో రాజకీయ చైతన్యం తగ్గుదలను సూచిస్తుంది, ఇది భవిష్యత్తులో విద్యార్థి ఉద్యమాల సమర్థతను ప్రభావితం చేయవచ్చు.ఏబీవీపీ దేశవ్యాప్త విజయాలు దాని సంస్థాగత బలం, విద్యార్థి సమస్యలపై నిరంతర పోరాటం, స్వతంత్ర ఎజెండాకు నిదర్శనం.ఇతర విద్యార్థి సంఘాల బలహీనత, తక్కువ పోలింగ్ శాతం, జాతీయ అవగాహన లేని స్థానిక గ్రూపుల ఆవిర్భావం విద్యార్థి రాజకీయాల్లో సమతుల్యతను సవాలు చేస్తున్నాయి. భవిష్యత్తులో, విద్యార్థి ఉద్యమాలు ఈ సవాళ్లను అధిగమించి, విద్యా వ్యవస్థలో నీతి, పారదర్శకత, న్యాయాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంది.

# కేటీఆర్ కు లగ్జరీ కార్ లింక్..

హైదరాబాద్, సెప్టెంబర్ 27, లగ్జరీ కార్లను స్మగ్లింగ్ చేసి సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మి ప్రభుత్వానికి కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేశారన్న కేసులో కార్ల డీలర్ గా ఉన్న బషరత్ ఖాన్ అనే వ్యక్తి ఇళ్లు,కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ లో 'కార్ లాంజ్' పేరుతో సెకండ్ హ్యాండ్ కార్ల షోరూమ్ నిర్వహిస్తున్న బషరత్ ఖాన్ .. మే 2025లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అరెస్టు చేసింది. అతను అమెరికా, జపాన్ నుంచి లగ్జరీ కార్లు రోల్స్ రాయిస్, హమ్మర్ ఈవీ, ల్యాండ్ క్రూజర్ వంటివి దుబాయ్, శ్రీలంక రూట్‌లో తీసుకొచ్చి సెకండ్ హ్యాండ్ కార్లుగా చూపి.. ప్రభుత్వానికి 25 నుంచి 100 కోట్ల పన్ను ఎగ్గొట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. 30కి పైగా కార్లు ఇంపోర్ట్ చేసుకుని వీఐపీలకు అమ్మాడని ఈడీ గుర్తించింది.గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబసభ్యుల పేరుతో ఉన్న కంపెనీ ద్వారా రిజిస్టర్ నంబర్ ఏఊ09ఆ6666తో ఉన్న ల్యాండ్ క్రూయిజర్‌ను బషరత్ ఖాన్ నుంచి కొనుగోలు చేశారని ఈడీ గుర్తించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బయటపెట్టారు. బషరత్ ఖాన్ ఇంటరోగేషన్‌లో కేటీఆర్ కుటుంబానికి అమ్మిన కార్ల గురించి చెప్పాడని ఆ కార్లను బ్లాక్ మనీతో కొన్నారా అని బండి సంజయ్ ప్రశ్నించారు. అంశంపై మీడియా సమావేశంలో కేటీఆర్ ను జర్నలిస్టులు ప్రశ్నించారు. కేటీఆర్ ఈ అంశంపై స్పందించారు. తాను తప్పు చేయలేదని.. అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని అన్నారు. తాను అరెస్టు కావడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఆర్ .. ఎస్ బ్రదర్స్ అంటే .. రేవంత్, సంజయ్ సోదరులు ఎన్ని కుట్రలు చేసిన..తప్పు చేయని తనను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు. అయితే ఆ కారును బషరత్ ఖాన్ దగ్గర కొన్నారా లేదా అన్నది మాత్రం కేటీఆర్ చెప్పలేదు. అలాంటి కార్లను దిగుమతి చేసుకోవాలంటే వంద శాతం పన్నులు కట్టాల్సి ఉంటుంది. అంటే రెండు కోట్ల రూపాయలకు రెండు కోట్ల పన్నులు చెల్లించాల్సి ఉంటుంది .కానీ పన్నులు లేకుండా తీసుకు వచ్చి .. తక్కువ రేటు..సెకండ్ హ్యాండ్ పేరుతో అమ్మేయడం వల్ల ఆ టాక్స్ ను ఎగ్గొట్టవచ్చు. ఇప్పుడు ఈడీ కార్లు అమ్మిన బషరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఆయన వద్ద ఉన్నకారు ఎట్ హోం హాస్పిటాలిటీ సర్వీసెస్ అనే పేరు మీద రిజిస్టర్ అయి ఉందని ఈడీ గుర్తించినట్లుగా బండి సంజయ్ చెబుతున్నారు. ఈ కంపెనీలో ఓ డైరక్టర్లు గా.. కేటీఆర్‌తోపాటు కల్వకుంట్ల శైలిమ ఉన్నారు. కేటీఆర్ తోపాటు ఆయన సతీమణి ఈ కంపెనీలో డైరక్టర్ గా ఉండటంతో.. ఈ లావాదేవీపైనా ఈడీ దృష్టి పెట్టే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో కేటీఆర్ .. అరెస్టు చేసుకుంటే చేసుకోవచ్చని సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది. మొత్తం 8 లగ్జరీ కార్లు ఇంపోర్ట్ చేసిన బసరత్. ఈ బసరత్ అహ్మద్ ఖాన్ మొత్తం 8 లగ్జరీ కార్లను దిగుమతి చేసుకున్నాడు. అందులో ఒకటి రోల్స్ రాయిస్, రెండు లెక్సస్ కార్లు, 5 టయోటా లాండ్ క్రూజర్స్ ఉన్నాయి. అందులో ఒక లాండ్ క్రూజర్ ను కేటీఆర్ ఇప్పుడు వాడుతున్నారు. ఈ వాహనం ఇండియాలోకి ఇంపోర్ట్ చేసుకునేటప్పుడు బసరత్ ఖాన్ కేవలం 20 లక్షల 91 వేలుగా అతి తక్కువ అండర్ వాల్యూ చూపించారని డీఆర్ ఐ ఛార్జ్ షీట్ లో ప్రస్తావించింది. కస్టమ్స్, ఆఖీఎ అధికారులు చెబుతున్నదేంటంటే.. ఈ బసరత్ నుంచి కార్లు కొన్న వాళ్లు ట్యాక్సులు ఎగవేయడానికి క్యాష్ లో కొన్నారంటున్నారు. ఇది ఎంత వరకు నిజమో దర్యాప్తులో తేల్చాలి. మరి లాండ్ క్రూజర్ ను కేవలం 20 లక్షల రూపాయలుగా చూపిన బసరత్ ఖాన్., ఎట్ హోమ్ హాస్పిటాలిటీ కంపెనీ యాజమాన్యానికి ఎంతకు అమ్మాడు అన్నది తేలాల్సిన విషయం. కేటీఆర్ వాడుతున్న వెహికిల్ పై బండి డౌట్లు. లగ్జరీ కారు స్కామ్ నిందితుడు బసరత్ ఖాన్ దిగుమతి చేసిన ల్యాండ్ క్రూజర్లలో కేటీఆర్ ఎందుకు తిరుగుతున్నారు? ఆ కార్లు కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన కంపెనీల పేర్లతో ఎందుకు రిజిస్టర్ అయ్యాయి? మార్కెట్ ధర చెల్లించారా? లేదా తక్కువగా చూపించి కొనుగోలు జరిగిందా? పేమెంట్లు బినామీ పేర్లతో జరిగాయా? నకిలీ ఆదాయమా? లేదా మనీలాండరింగ్ ద్వారానా? వాస్తవాలు బయటకు రావాలి.. సంబంధిత శాఖలు దర్యాప్తు చేయాలి అని బండి సంజయ్ పోస్ట్ పెట్టారు. వీటికి తోడు ఆఖీఎ, కస్టమ్స్ అధికారులు కేరళ సహా దేశవ్యాప్తంగా హైఎండ్ లగ్జరీ కార్లను రాంగ్ రూట్లలో కొన్న వారి ఇళ్ల దగ్గర సోదాలు చేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది. ఆపరేషన్ నుమ్ ఖోర్ పేరుతో యాక్టర్లు సల్మాన్ దుల్కర్ సహా ఇతరుల ఇళ్లల్లో సోదాలు చేశాయి దర్యాప్తు బృందాలు. బండి సంజయ్ వేసిన క్వశ్చన్స్ పై బీఆర్ఎస్ నేతలు డైరెక్ట్ గా జవాబులు చెప్పలేని పరిస్థితి. ఏ షోరూంలో ఎవరు ఏ కారు కొంటున్నారో చూడడానికి బండి సంజయ్ కి కేంద్రమంత్రి పదవి ఇచ్చారా అని ఒకరు.. బండి సంజయ్ తన కార్లను ఏ షోరూంలో కొన్నారో, కేటీఆర్ కూడా అదే షోరూం నుంచే కొన్నారని మరొకరు మాట్లాడారు. సెకండ్ హ్యాండ్ కార్లను ఎవరైనా కొంటారు, ఇదేనా బండి సంజయ్ గొప్పగా కనిపెట్టిన విషయం అని ప్రశ్నించారు జగదీశ్ రెడ్డి. బీఆర్ఎస్ హయాంలో కొన్నవే వాడుతున్న మంత్రులు. ఈ మొత్తం మ్యాటర్ సంచలనంగా మారుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా రంగంలోకి దిగింది. ల్యాండ్ క్రూజర్ల దిగుమతి, కొనుగోళ్లలో గోల్ మాల్ జరిగినట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు చేయడంతో ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. కేటీఆర్‌తో పాటు ప్రస్తుత రాష్ట్ర మంత్రులు వినియోగిస్తున్న ల్యాండ్ క్రూజర్ల కొనుగోళ్లు జరిగిన తీరుపై విచారణ జరపాలని రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ప్రస్తుతం మంత్రులు వాడుతున్న ల్యాండ్ క్రూజర్ వెహికల్స్? తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్నవి కాదని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే వాటిని కొన్నారని పొన్నం గుర్తు చేశారు. ఈ వాహనాల కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలు జరిగినా, స్మగ్లింగ్ జరిగినట్టు ఆధారాలున్నా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కేటీఆర్ వాడుతున్న ల్యాండ్ క్రూజర్ పైనా విచారణకు ఆదేశించామన్నారు. లగ్జరీ కార్ల స్కాంలో బసరత్ ఖాన్ పేరు. ఈ లగ్జరీ కార్ల స్కాంలో బసరత్ అహ్మద్ ఖాన్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. ఇతడు ఎవరంటే.. హైఎండ్ లగ్జరీ కార్ల డీలర్. గచ్చిబౌలిలో హైదరాబాద్ కార్ లాంజ్ పేరుతో షోరూమ్ ఉంది. గత పదేళ్లుగా దీన్ని నడుపుతున్నాడు బసరత్ ఖాన్. మొదట్లో చిన్న కార్లు మాత్రమే అమ్మేవాడు. రాను రాను లింకులు పెంచుకుని, హై ఎండ్ కార్ల దాకా విస్తరించాడు. అయితే బసరత్ ఖాన్ ను అహ్మదాబాద్ ?లో మే 16న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు అరెస్టు చేశారు. హామ్మర్ ఈవీ, కాడిలాక్ ఎస్కలేడ్, రోల్స్ రాయిస్, లెక్సస్, టయోటా ల్యాండ్ క్రూజర్, లింకన్ నావిగేటర్ వంటి ప్రీమియం మోడళ్లతోపాటు 30కి పైగా లగ్జరీ కార్లను దిగుమతి చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. బసరత్? ఖాన్ అమెరికా, జపాన్ వంటి దేశాల నుంచి లగ్జరీ కార్లను తెప్పించుకుని శ్రీలంక లేదా దుబాయ్ ద్వారా భారతదేశానికి మళ్లిస్తున్నట్టు ఆఫీసర్లు గుర్తించారు.

# ప్రభుత్వం చేతిలోకి మెట్రో..

## లాభామా...నష్టమా...

హైదరాబాద్, సెప్టెంబర్ 27,)భారత రాష్ట్ర సమితి కొద్ది రోజులుగా చేస్తున్న ప్రచారమే నిజమైంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఎల్ అండ్ టి సంస్థ సిఎండి, ప్రభుత్వ మధ్య అంగీకారం కుదిరింది. తద్వారా మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఎల్ అండ్ టి కి ప్రస్తుతం 13 వేల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేయనుంది. అంతేకాదు ఎల్ అండ్ టి కి తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 2,100 కోట్లు నగదు చెల్లించనుంది..హైదరాబాద్ మెట్రో దశను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ?22 వేల కోట్లతో నిర్మించారు. మెట్రో నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని ఆస్తులను ఎల్ అండ్ టి సంస్థకు కేటాయించింది. అయితే మొదటి నుంచి కూడా మెట్రో నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టి సంస్థ అసంతృప్తిగా ఉంది. అనుకున్న స్థాయిలో టికెట్ల రేట్లు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోవడం.. ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో ఎల్ అండ్ టీ సంస్థ ప్రారంభం నుంచి కాస్త ఇబ్బందిగానే వ్యవహరించింది. ఇటీవలి కాలంలో మెట్రో రెండో దశను నిర్మించడానికి ప్రభుత్వం నేరుగా ముందుకు రావడంతో ఎల్ అండ్ టీ లో అసహనం మరింత పెరిగిపోయింది. దీంతో మొదటి దశ నుంచి తప్పుకోవడానికి తాము సుముఖంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేసింది. దీంతో ప్రభుత్వం కూడా ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయానికి అంగీకారం తెలిపింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హర్షాన్ని నింపుతుండగా.. గులాబీ నేతలు మాత్రం మండి పడుతున్నారు. రాజకీయంగా ఈ విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మెట్రో ను ప్రభుత్వం శ్రద్ధ చేసుకోవడం పట్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మన దేశంలో మెట్రో కొన్ని నగరాలలో మాత్రమే లాభదాయకంగా ఉంది. మిగతా ప్రాంతాలలో నష్టాలలోనే ఉంది. అందువల్లే ప్రభుత్వం దీనిని సొంతం చేసుకోవడం వల్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఇలాంటి స్థితిలో మెట్రోను సొంతం చేసుకోవడం.. ఆ స్థాయిలో డబ్బులు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ వల్ల కానప్పుడు.. ప్రభుత్వ మాత్రం ఎలా లాభదాయకంగా మారుతుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఆస్తుల నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తే పరిస్థితి మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అదే గనుక జరిగితే రేవంత్ తీసుకునే నిర్ణయం గేమ్ చేజర్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.. ప్రభుత్వం చేతికి మెట్రో వచ్చిన తర్వాత చార్జీలు పెంచుతారా? ఇంకా ఏమైనా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారా? లేక సొంతం చేసుకున్న ఆస్తులను విక్రయిస్తారా? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనుంది.


# కొడిమ్యాల మండలం ఓటర్లసంఖ్య ఇదే

కొడిమ్యాల, కొడిమ్యాల మండలం గ్రామపంచాయతీ ఓటర్ల సంఖ్య ఇదే అప్పారావుపేట పురుషులు 383 మహిళలు 405మొత్తం 788 చెప్యాల పురుషులు 1350 మహిళలు 1433 మొత్తం 2783 చింతల్లపల్లి పురుషులు 217 మహిళలు 228 మొత్తం 445 తిమ్మాయ్యపల్లి పురుషులు 538 మహిళలు 597 మొత్తం, 1135 దమ్మయ్యపేట పురుషులు 538 మహిళలు 379 మొత్తం 735 గంగారాం తండా పురుషులు 278 మహిళలు 311మొత్తం 589 గౌరపూర్ పురుషులు 344మహిళలు 360 మొత్తం 704 హిమ్మత్రావు పేట పురుషులు 574 మహిళలు 620 మొత్తం 1194కొడిమ్యాల పురుషులు 3687మహిళలు 3922మొత్తం 7609 కొనపూర్ పురుషులు 502 మహిళలు 537 మొత్తం 1039 కొండాపూర్ పురుషులు 454 మహిళలు 481 మొత్తం 1039నాచుపల్లి పురుషులు, 1960,,మహిళలు 2080 మొత్తం 4040 నల్లగొండ పురుషులు 678మహిళలు 734మొత్తం 1412నమిలికొండ పురుషులు 1125మహిళలు 1209మొత్తం 2334 నర్సింల పల్లి పురుషులు 246మహిళలు 269మొత్తం 515పూడూర్ పురుషులు 2092మహిళలు 2281 మొత్తం 4373 రామ కిష్టపూర్ పురుషులు 732, మహిళలు 808మొత్తం 1540రామ్ సాగర్ పురుషులు 207మహిళలు 227మొత్తం 434 శనివారం పేట పురుషులు 195మహిళలు 191మొత్తం 386 శ్రీరాముల పల్లి పురుషులు 444మహిళలు 477మొత్తం 921 సూరం పేట పురుషులు 261మహిళలు 304మొత్తం 565 తిప్పయ్యపల్లి పురుషులు 889మహిళలు 926మొత్తం 1815తిర్మలాపూర్ పురుషులు 795మహిళలు 838 తుర్క కాశినగర్ పురుషులు 261మహిళలు 237మొత్తం 498 కొడిమ్యాలమండలం మొత్తం మీద 38వేల 422 ఓటర్లు ఉన్నారు.

# టీబీజేపీ ఎంపీలకు క్లాస్

హైదరాబాద్, సెప్టెంబర్ 27,తెలంగాణలో బిజెపి నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలపై ఢిల్లీ పెద్దలు ఫోకస్ పెట్టారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పాగా వేసేందుకు ఇప్పటి నుంచి ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగారనే చర్చ నడుస్తోందట. పార్టీలో పంచాయితీలు మాని అందరూ కలిసి పని చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నేతలు తీరు మార్చుకోవాలనే ఇండికేషన్ హస్తిన నుంచి వచ్చిందన్న టాక్ స్థానికంగా నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా పెట్టుకున్న బీజేపీ పెద్దలు. రాజకీయాల్లో అనుకున్న లక్ష్యాలు అధిగమించాలంటే పార్టీలో అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పని చేయాల్సి ఉంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ఎజెండాగా భవిష్యత్తులో తెలంగాణ అధికార పగ్గాలే టార్గెట్ గా ముందుకు వెళ్ళాలనే కాషాయ పార్టీ సంకల్పానికి సొంత పార్టీలోనే ఏ ఒక్క నేత సహకరించడం లేదనే టాప్ పొలిటికల్ సర్కిల్స్ లో పాటు ఢిల్లీ పెద్దల దాకా పోయిందట. రాష్ట్రంలో అనుకున్న ఫలితాలు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాగా వేయడమే కాషాయ దలం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వ్యూహాత్మకంగా పార్టీ బలోపేతానికి కార్యక్రమాలను ప్లాన్ చేస్తూ ఉంటే ఆ దిశగా ముందుకు వెళ్ళాల్సిన కొంతమంది కీలక నేతల అడుగులు పక్కదారులు పడుతున్నాయట. నాయకత్వం దిశా నిర్దేశానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారట. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగి పార్టీ బలోపేతం చేయాల్సిన నేతలు వారి వారి నియోజక వర్గాలకే పరిమితం అవుతున్నారట. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం లాంటి అంశాలు రాష్ట్ర బిజేపీని అదోగతి పాలు చేస్తున్నాయనే చర్చ సర్వత్రా నడుస్తున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఢిల్లీకి వెళ్ళడం చర్చనీయ అంశంగా మారింది. తెలంగాణ బీజేపీ ఎంపీలంతా ఢిల్లీలో మకాం వేశారు. అంతర్గత విభేదాలపై నేతల స్ట్రోక్ ఇచ్చిన బాస్‌లు. పార్టీ అగ్రనేతలు మోడీ, షా, నడ్డాలు ప్రత్యేకంగా తెలంగాణ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారని టాక్ నడుస్తోంది. తెలంగాణ బిజెపీలో జరుగుతున్న పరిణామాలపై నేతల మధ్య ముదురుతున్న విభేదాల ముసలంపై నేతలకు గట్టిగానే స్ట్రోక్ ఇచ్చారనే చర్చ పార్టీ శ్రేణుల్లో నడుస్తోంది. రాష్ట్రంలో బీజేపీకి అధికారం అనే లక్ష్యాన్ని చేరేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ నూతన అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో పరిణామాలు పూర్తిగా గాడి తప్పిపోయాయని ఢిల్లీ పెద్దల దృష్టికి వెళ్ళిందట. గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆ పార్టీని ఒక కుదుపు కుదుపేసింది. రాజాసింగ్ రాజీనామా కీలక నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం వంటివి ఆ పార్టీ పరువును బజారు పెడుతున్నాయి. అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నారని అసహనం. అనేక అంశాలు అవకాశాలుగా వచ్చినప్పటికీ సొంత అజెండాలతో నడుస్తున్న రాష్ట్ర బిజేపీ నేతలు వాటిని అందుపొర్చుకోవడంలో విఫలం అవుతున్నారని ఢిల్లీ పెద్దల దృష్టికి వచ్చిందట. తాజాగా మాయల ఫకీరు ప్రాణం చిలుకలో ఉన్నట్టు కాళేశ్వరం అంశంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భవితవ్యం బిజెపి చేతుల్లో పడినట్లయింది. కాళేశ్వరం అంశమే కాదు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో పూర్తిగా బీజేపీ విఫలం అయ్యిందనే చర్చ ఆ పార్టీలోనే జరుగుతోంది. ఇవన్నీ నిశ్చితంగా గమనిస్తూ వస్తున్న అధిష్టానం రాష్ట్ర బీజేపీ పై ఫోకస్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తూ వస్తుంది. ఇంతకాలం రాష్ట్ర నేతల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన ఢిల్లీ కమలనాధులు ఈసారి రాష్ట్ర బిజేపీ నేతలపై తీవ్ర అసహనంతో ఉన్నారట. ఇక నుంచి సిగ్నల్స్ క్రాస్ చేస్తామంటే ఫినాల్టీలు ఉండవు. ఏకంగా లైసెన్సే రద్దవుతాయనే సంకేతాలు తెలంగాణ బిజెపి ఎంపీలకు ఇచ్చారనే టాక్ ఇంటర్నల్ గా నడుస్తుంది. అందులో భాగంగానే ముందు రాష్ట్ర ఎంపీలపై ఫోకస్ చేశారనే టాక్ నడుస్తుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఎంపీలతో పార్టీ పరిస్థితులు అంతర్గత అంశాలపై పార్టీ పెద్దలు చర్చించారనే టాక్ వినిపిస్తుందట. తెలంగాణకు సంబంధించి దిశా నిర్దేశం చేసే అంశాలు ఏవి మాట్లాడడం లేదట. నేరుగా యాక్షన్ లోకే దిగారట.


# కోనసీమ వైసీపీలో కుంపట్లు



కాకినాడ, సెప్టెంబర్ 27 వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుధీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదువులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పుడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుధీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట..

# టీడీపీ వర్సెస్ వైసీపీ

కడప, సెప్టెంబర్ 27, నువ్వు ఒక మాటంటే.. నేను నాలుగంటా.. అన్నట్లుంది నేడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు. అనడం ఎందుకు...? అనిపించుకోవడం ఎందుకు? అన్న సామెత ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఖచ్చితంగా సరిపోతుంది. 2019 నుంచి ఇటువంటి రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ లో ఊపందుకున్నాయి. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ లపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారు. అప్పుడు అధికారంలో ఉండబట్టి నడిచింది.. ఇప్పుడు అదే అధికారం కోల్పోయిన తర్వాత అదే పరిస్థితి వైసీపీ నేతలకు మాత్రమే కాదు పార్టీ అధినేత జగన్ కు కూడా ఎదురవుతుంది. 2024 లో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వైఎస్ జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అని మంత్రుల నుంచి అందరూ సంబోధిస్తున్నారు. తొలిసారి మంత్రి అయిన వాళ్లు.. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు కూడా జగన్ ను ఏకవచనంతో సంబోధించడమే కాకుండా పులివెందుల ఎమ్మెల్యే అనే



మాట్లాడుతున్నారు. ఇది వైసీపీ నేతలకు కాలుతున్నట్లుంది. ఇప్పటి వరకూ భరాయిస్తూ వచ్చిన వైసీపీ నేతలు ఇక తాము కూడా ఊరుకోబోమని శాసనమండలిలో గట్టిగా చెప్పకనే చెప్పారు. ఇకపై తాము కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును పులివెందుల ఎమ్మెల్యే అని, మంత్రులయినా వారి నియోజకవర్గం పేర్లు పెట్టి పిలుస్తామని గట్టిగా చెబుతున్నారు.పవన్ కల్యాణ్ ను పిఠాపురం ఎమ్మెల్యే అని, లోకేశ్ ను మంగళగిరి ఎమ్మెల్యే అనే తాము ఇక పిలుస్తామని వారు నేరుగా చెబుతున్నారు. నిన్న శాసనమండలిలో రమేష్ యాదవ్ చంద్రబాబును ఉద్దేశించి కుప్పం ఎమ్మెల్యే అని అనడంతో అధికార పార్టీ నేతలకు చిర్రెత్తుకొచ్చింది. దీనిపై అభ్యంతరాలు తెలిపారు. అయితే దీనికి సీనియర్ నేత బొత్స కూడా తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి అయినా పులివెందుల ఎమ్మెల్యే అని ఎందుకు అంటు?న్నారని ఎదురుదాడికి దిగారు. మొత్తం మీద జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అంటే.. తాము కుప్పం ఎమ్మెల్యే అని పిలుస్తామని తెగేసి చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాలి. అలాగే మాజీ ముఖ్యమంత్రిని పట్టుకుని ఒకసారి గెలిచిన వారు సయితం పులివెందుల ఎమ్మెల్యే అనడం అర్ధరహితమని, అవహేళన చేయడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఏపీ రాజకీయ నేతలు హుందాగా రాజకీయం చేస్తే మంచిదని చెబుతున్నారుఒకప్పుడు రాజకీయాలు ఇలా ఉండేవి కావు. అధికార, ప్రతిపక్షాల మధ్య విధానాల పరంగానే రాజకీయాలు సాగేవి. అవి అక్కడితోనే ఆగిపోయేవి. కానీ ఇప్పుడు రాజకీయాలు వ్యక్తిగత కక్షలకు దారితీస్తున్నాయి. కుటుంబ వ్యవహారాలలోకి కూడా ప్రవేశిస్తున్నాయి. నేతల నోటి వెంట నుంచి బూతులు యధావిధిగా వస్తున్నాయి. విలువలు అనేవి మంట కలిసి పోతున్నాయి. వలువలు అనేవి లేకుండా పోతున్నాయి. అలాంటి రాజకీయాలలో తెలుగు రాష్ట్రాలు ముందున్నాయి. ఇక ఏపీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.కూటమి వర్సెస్ ఫ్యాన్ పార్టీ మధ్య రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ప్రతిరోజు ఏపీలో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. పోటాపోటీగా విమర్శలు.. ప్రతి విమర్శలతో అక్కడ వాతావరణం యుద్ధ రంగాన్ని తలపిస్తోంది. ప్రస్తుతం ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ హాజరు కావడం లేదు. వాస్తవానికి అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరవుతారని వార్తలు వచ్చినప్పటికీ.. అవన్నీ నిజం కావని తేలిపోయింది. ప్రతిపక్ష హోదా లేనందున తాను అసెంబ్లీకి రాబోనని జగన్ అంటున్నారు. నిబంధనల ప్రకారం సీట్లు గెలుచుకోలేదు కాబట్టి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తామని చంద్రబాబు అంటున్నారు. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగానే చంద్రబాబు జగన్మోహన్ రెడ్డికి సరికొత్త స్కెచ్ వేశారు.కృత్రిమ మేధ సాంకేతిక ప్రపంచాన్ని ఊపేస్తోంది. కృత్రిమ మేధ తోనే జగన్మోహన్ రెడ్డికి చెక్ పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఎందుకంటే ఏపీ అసెంబ్లీలో కృత్రిమ మేధా ఆధారంగా హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కొద్దిరోజులుగా దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది. డిసెంబర్లో జరిగే శీతాకాల సమావేశంలో దీనిని అందుబాటులోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. సభ్యుల హాజరు పట్టికలో సంతకం చేసి వెళ్తూ ఉండడంతో కచ్చితంగా లోపిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దుర్వినియోగానికి చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధ సహకారంతో పని చేసే కెమెరాలు సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తాయి. తద్వారా సంతకం పెట్టి వెళ్లడం కుదరదు. అన్నిటికంటే ముఖ్యంగా సభకు హాజరు కాకుండా రావడం కుదరదు. ఇది ఒక రకంగా జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరమైన పరిణామమని ఏపీ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ ఏఐ ఆధారిత హాజరు విషయంలో ఇంతవరకు వైసీపీ మాట్లాడలేదు. దీనిపై ఆ పార్టీ నాయకులు ఏమంటారో చూడాల్సి ఉంది.

# పవన్ కు శత్రువులే... మిత్రులు

కాకినాడ, సెప్టెంబర్ 27,జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మిత్రుల్లోనే శత్రువులు ఉన్నారు. ఆయన రాజకీయంగా ఎదగలేని వారు ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తన సొంత నియోజకర్గం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనక అదృశ్యశక్తి ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ స్పందిస్తారు. అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో నియోజకవర్గంలో తక్కువగానే పర్యటిస్తుంటారు. తనకు బదులు ఫైవ్ మెన్ కమిటీని నియమించిన జనసేనాని టీడీపీ, జనసేన పార్టీలో గ్రూపు విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాజాగా ఉప్పాడ తీరంలో మత్స్యకారులు రోడ్డెక్కడం వెనక టీడీపీ నేతల ప్రమేయం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సమస్య ఏంటంటే.. తీరప్రాంతంలో రసాయన పరిశ్రమల వల్ల ఉప్పాడ తీరంలో మత్స్యసంపదను కోల్పోతున్నామని మత్స్యకారులు రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య జలాలతో మత్స్య సంపద కనుమరుగవుతుందనిఅంటున్నారు. తమకు నష్ట పరిహారం చెల్లించాలని, పవన్ కల్యాణ్ వచ్చేంత వరకూ తాము ఆందోళన విరమించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. అయితే వచ్చే నెలపదో తేదీన తాను వచ్చి కలుస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వడంతో వారు తాత్కాలికంగా ఆందోళనను విరమించినప్పటికీ ఈ ఆందోళనలు మత్స్యకారులు చేయడానికి వెనక ఒక టీడీపీ నేత ప్రమేయం ఉందని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ పర్యావరణ, కాలుష్య నియంత్రణ వంటి విభాగాలకు మత్రి కావడంతో ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ ఆందోళనలకు మత్స్యకారులను ఆ టీడీపీ నేత రెచ్చగొట్టారంటున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ సీరియస్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది... తనపై ఉన్న ఆగ్రహంతో పాటు జనసేన ను బలహీనం చేయాలన్న ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మ వర్గీయులు ఈ ఆందోళనల వెనక ఉన్నారని జనసేన నేతలు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ను డీ ఫేమ్ చేయడానికి పిఠాపురం నియోజకవర్గంలో వర్మ అనుచరులు ఈ రకమైన స్ట్రాటజీని ప్లే చేస్తున్నారంటున్నారు. ఈ విషయం తెలిసిన పవన్ కల్యాణ్ తాను నేరుగా వచ్చి సమావేశం అవ్వడమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# దశమి నాటికి అమరావతి

## సర్కార్ భవనం... ఓపెనింగ్
## 6 ఎకరాలు... 160 కోట్లు..!

విజయవాడ, సెప్టెంబర్ 27,ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సిస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్‌ని ఉ +7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా "ం" అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు.దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుంటారు. 5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావతిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్, వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి.నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014-19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది.బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.

# కాకాణిలో కొత్త జోష్



నెల్లూరు, సెప్టెంబర్ 27, తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలన్నీ ఒక ఎత్తు అయితే.. నెల్లూరు జిల్లా రాజకీయాలు మరొక ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ ఎప్పుడూ ఏదో ఒక అంశం హాట్ టాపిక్ గా మారుతూనే ఉంటుంది. ఒక్కో రోజు ఒక్కో వివాదం తెరపైకి వచ్చి రాజకీయ చర్చకు దారితీస్తూ ఉంటుంది. అలాంటి జిల్లాలో ప్రస్తుతం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యవహారం సరికొత్తగా మారింది. జైలుకెళ్ళి వచ్చాక ఆయనలో కొత్త జోష్ కనిపిస్తోంది. వైసీపీ ఏర్పడ్డాక జగన్మోహన్ రెడ్డితో కలిసి కొనసాగుతున్న వారిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. ఆనం కుటుంబానికి సన్నిహితంగా ఉండే కాకాణి, జిల్లా పరిషత్ చైర్మన్ గా నెల్లూరులో మంచి పేరే తెచ్చుకున్నారు. ఒక దశలో ఆనం కుటుంబానికి కాకాణికి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే ఆయన వైసీపీ గూటికి చేరారు. వైసిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ గా ఎక్కువ కాలం పని చేస్తూ పార్టీని భుజ స్కందాలపై వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ముఖ్య అనుచరుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. 2014, 19లో సర్వేపల్లి నుంచి వరుస విజయాలు. 2014లో, 2019లో రెండుసార్లు సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు కాకాణి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ విస్తరణలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి మంత్రిగా అవకాశం ఇచ్చారు నాటి సీఎం జగన్. మంత్రిగా కాకాణి బాధ్యతలు తీసుకున్న తర్వాత అంతకుముందు కంటే ఎక్కువ బాబు. లోకేష్, పవన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై లెక్క లేనన్ని కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాకాణి అవినీతి వెలుగులోకి. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కుప్ప కూలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ అవినీతిపై దృష్టి సారించారు. అందులో భాగంగా వరదాపురం వైట్ క్వార్ట్జ్ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రపై ఆరా తీశారు. కేసులు నమోదు చేశారు. ఈ కేసులో నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ కి వెళ్లారు కాకాణి. గతంలో ఉన్న 8 కేసుల్లో విచారణ చేపట్టి వాటిల్లోనూ రిమాండ్లు విధిస్తూ వచ్చారు. ఏకంగా 86 రోజులపాటు నెల్లూరు సెంట్రల్ జైల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి రిమాండ్ ఖైదిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అన్ని కేసుల్లోనూ వరుసగా ఊరట లభించి బెయిల్ ఇచ్చింది హైకోర్టు. మీడియాతో మాట్లాడొద్దు, నెల్లూరుకు రావద్దన్న షరతులు. వివిధ కేసుల్లో పిటి వారెంట్లు ఇచ్చిన సమయంలో విచారణ నిమిత్తం ఆయన జైలు నుంచి బయటికి వచ్చిన ప్రతి సందర్భంలోనూ చిరునవ్వు నవ్వుతూ తనకోసం వచ్చిన నాయకులకు, చేతులు ఊపుతూ వెళ్లేవారు కాకాణి. ఈ క్రమంలో హైకోర్టు బెయిల్ ఇచ్చాక కొన్ని షరతులు విధించింది. కేసుల గురించి మీడియా ఎదుట మాట్లాడకూడదని, నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టకూడదని, ప్రతి ఆదివారం విచారణాధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో జైలు నుంచి విడుదలైన వెంటనే కాకాణి తాడేపల్లికి వెళ్లిపోయారు. అయితే అంతకుముందు జైలు వద్ద మీడియాతో గట్టిగానే మాట్లాడారు. పలు కేసులు గురించి కూడా ప్రస్తావించారు. ఇక అక్కడి నుంచి అమరావతికి వెళ్లాక హైకోర్టు ఇచ్చిన షరతులపై తిరిగి కోర్టులో పిల్ వేయగా నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టకూడదనే నిబంధన పై స్టే విధించింది కోర్టు.. మాజీ ఎమ్మెల్యే సతీమణికి పరమార్శ. తిరిగి నెల్లూరుకు వచ్చిన కాకాణి మొదట కావలి నియోజకవర్గం వెళ్లారు. అక్కడి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి పై వివిధ కేసులు నమోదైన నేపథ్యంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మిని పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని, ప్రతి అధికారినీ గుర్తించుకుంటామని, ఖచ్చితంగా తమ ప్రభుత్వం 2029 లో వస్తుందని అన్నారు. తాము పవర్ లోకి వచ్చాక అందరి కథలూ తెలుస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. తర్వాత నెల్లూరు లోని తన నివాసానికి వచ్చిన కాకాణిని జిల్లాకి చెందిన వైసిపి నేతలు వరుసగా కలిశారు. మాజీ మంత్రి అనిల్ తో పాటు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు కాకాణితో భేటీ అయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ, జిల్లాలో వైసీపీని ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై కాకాణితో చర్చించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ మీడియాతో మాట్లాడిన కాకాణిలో నూతన ఉత్సాహం కనిపించింది. పక్క రోజు తన కుమార్తె పూజిత రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మాజీ సీఎం జగన్ తో తాడేపల్లిలో భేటీ అయ్యారు. తాజాగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు పోలీసుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్లో జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు తో కలిసి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ లో రాష్ట్ర నాయకత్వంలో కీలక నేతగా మారాలని ప్రయత్నం చేస్తున్నారనేది జిల్లా వ్యాప్తంగా జోరుగా జరుగుతోన్న చర్చ. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వల్లభనేని వంశీతోపాటు అనేకమంది వైసీపీ నేతలు జైలుకి వెళ్లి వచ్చారు. జైలుకెళ్ళి వచ్చాక ఆ నేతలు దాదాపు సైలెంట్ అయ్యారు. కాకాణి మాత్రం నూతనోత్సాహం ప్రదర్శిస్తూ కార్యకర్తల్లో కొత్త జోష్ నింపాలని చూస్తున్నారు. ఈ క్రమంలో తన జిల్లా అధ్యక్ష బాధ్యతను తిరిగి స్వీకరిస్తూ పార్టీ బలోపేతానికి కార్యచరణ రచిస్తున్నారు. అలానే తన కుమార్తె పూజిత రెడ్డికి ఇప్పటికే మహిళా భాగంకి సంబంధించి రాష్ట్ర పదవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దక్కింది.

# షుగర్ వ్యాధిగ్రస్తులు జీడిపప్పు తింటున్నారా? అయితే ఇవి తప్పక తెలుసుకోండి!



దయాబెటిస్ బాధితులు ఏది తినాలన్నా సమస్యనే. దయాబెటిస్ బాధితులు మంచి పౌష్టికాహారం తినాలి అని చెప్తారు. ఇదే సమయంలో ఏది పడితే అది తినడం దయాబెటిస్ బాధితులకు మంచిది కాదని కూడా చెబుతారు. కొంతమంది డ్రై ఫ్రూట్స్ తినాలని చెబితే, మరి కొంతమంది డ్రై ఫ్రూట్స్ తింటే మంచిది కాదని సూచిస్తారు. ముఖ్యంగా జీడిపప్పు తింటే మంచిదని కొందరు అంటే జీడిపప్పు తినడం మంచిది కాదని మరికొంతమంది హెచ్చరిస్తారు. మధుమేహంఉన్నవారు జీడిపప్పు గురించి తెలుసుకోవాలి అసలు దయాబెటిస్ బాధితులు జీడిపప్పు తినవచ్చా? తినకూడదా? తింటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం.దయాబెటిస్ బాధితులు జీడిపప్పును నిరభ్యంతరంగా తినవచ్చు కానీ జీడిపప్పులో ఉండే పోషకాలను, జీడిపప్పుతో ఉండే ఉపయోగాలను, ఇదే సమయంలో ముఖ్యంగా దయాబెటిస్ బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పకుండా తెలుసుకోవాలి. జీడిపప్పులో ఫుల్ పోషకాలు .. ఆరోగ్య ప్రయోజనాలు జీడిపప్పులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పులో హెల్దీ ఫ్యాట్స్, ఫైబర్, విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ ,ఐరన్ వంటి పోషకాలతో ఉండే జీడిపప్పును తినడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా జీడిపప్పు తినడం వల్ల కండరాలకు శక్తి వస్తుంది. ఎముకలకు బలం చేకూరుతుంది. జీడిపప్పుతో ఒత్తిడి నుండి ఉపశమనం జీడిపప్పు తింటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడుతుంది. జీడిపప్పు మన శరీరానికి కావలసిన తక్షణ శక్తిని కూడా అందిస్తుంది. జీడిపప్పును తినడం వల్ల ఒత్తిడి నుంచి బయటపడతారు. పరిమిత మోతాదులో జీడిపప్పును తింటే మధుమేహంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే దయాబెటిస్ బాధితులు జీడిపప్పును మితంగా తీసుకోవాలి. జీడిపప్పు ఇలా తింటేనే బెనిఫిట్ జీడిపప్పులో తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్నప్పటికీ జీడిపప్పును మితంగానే తినాలి. తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ వల్ల దయాబెటిస్ బాధితుల శరీరంలో రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరగవు. ఈ కారణంతో దయాబెటిస్ బాధితులు ఎక్కువగా జీడిపప్పును తినకూడదు. పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ దయాబెటిస్ బాధితులు జీడిపప్పును తినాలంటే వాటిని ఇతర గింజ ధాన్యాలతో, డ్రై ఫ్రూట్స్ తో కలిపి తినాలి. అది కూడా మితంగానే తీసుకోవాలి. ఇక వీరు అప్పుడప్పుడు జీడిపప్పును స్నాక్స్ గా తీసుకోవచ్చు.

# ఈ ఆరింట్లో ఏ ఒక్క లక్షణం కనిపించినా.. డాక్టర్ వద్దకు పరుగులు పెట్టాల్సిందే



పంటి నొప్పి, చిగుళ్ల నుండి రక్తం కారడం లేదా దీర్ఘకాలిక దుర్వాసన దంత సమస్యలు మాత్రమే కావు. ఈ ఆరు నోటి సంబంధిత లక్షణాలు తీవ్ర అనారోగ్య సమస్యలకు సంకేతాలుగా ఉండొచ్చు. నోరు.. మొత్తం ఆరోగ్యానికి ఓ అద్దం వంటిదని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఓ ఆరోగ్యకరమైన వ్యక్తి నోరు ఆత్మవిశ్వాసంతో కూడిన చిరునవ్వును ఇవ్వడానికే పరిమితం కాదు.. అది మీ మొత్తం శరీర నిర్మాణం, ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహారాన్ని తీసుకోవడం మొదలుకుని అంటువ్యాధులను నిరోధించడం వరకు.. నోటి ఆరోగ్యం మీ శరీరంలోని మిగిలిన భాగాలతో ముడిపడి ఉంటుందనడంలో సందేహాలు అక్కర్లేదు. తీవ్రమైన దంత నొప్పి.. దంత నొప్పి ఎక్కువ కాలం కొనసాగినా లేదా దానిపై ఎనామిల్ చెదిరిపోయినా.. ధృడత్వం తగ్గినా ఆరోగ్యపరంగా ఏదో ఇబ్బంది ఉందనే నిర్ధారణకు రావొచ్చు. వేడి లేదా చల్లని పదార్థాలు తీసుకున్నప్పుడు నొప్పి కలగడం, జివ్వుమని లాగడం వంటివి అనారోగ్య లక్షణాలకు పునాదులుగా చెప్పుకోవచ్చు. ఈ లక్షణాలు పండ్ల కుదురు, ఎనామిల్ అరుగుదలకు దారి తీస్తాయి. చికిత్స చేయకుండా వదిలేస్తే రూట్ కెనాల్ అవసరమయ్యే పరిస్థితి కూడా తలెత్తుతుంది. సకాలంలో చికిత్స మీ దంతాలను కాపాడతాయి. చిగుళ్ల నుండి రక్తం కారడం లేదా వాపు.. బ్రష్ చేస్తున్నప్పుడు రక్తం కనిపించడం చిన్న విషయం అనిపించినా, ఇది సాధారణంగా చిగుళ్ల వాపు లేదా జింజివైటిస్ దారి తీస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఇది పీరియాడోంటైటిస్ అనే చిగుళ్ల వ్యాధిగా మారవచ్చు. దంతాలను బలంగా ఉంచడానికి ఉపయోగపడే ఎముక, కణజాలాలను దెబ్బతీసే మరింత తీవ్రమైన చిగుళ్ల వ్యాధి. వాపు, సున్నితమైన లేదా రక్తస్రావం అయ్యే చిగుళ్లను ఎప్పుడూ విస్మరించకూడదు, ఎందుకంటే అవి మీ నోటి మరియు శరీర ఆరోగ్యం రెండింటినీ దెబ్బతీయగలవు. నోటి సమస్యలకూ సంకేతం. సరైన నోటి పరిశుభ్రత లేకపోవడం వల్ల ఆహార కణాలు పేరుకుపోతాయి. ఇది దుర్వాసన వెలువడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాకు నిలయంగా మారుతాయి. బ్రషింగ్ లేదా మౌత్ వాష్ తో మెరుగుపడని ఈ దుర్వాసన చిగుళ్ల వ్యాధి, కుహరాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలను సూచిస్తుంది. "రోజూ 2 లవంగాలు భోజనం చేశాక.. మీ శరీరంలో అద్భుతాలు జరుగుతాయి..!" దవడ నొప్పి.. నమిలేటప్పుడు లేదా మాట్లాడేటప్పుడు దవడలో అసౌకర్యంగా అనిపిస్తే అది టెంపోరోమాండిబులర్ జాయింట్ రుగ్మతలకు సంబంధించినవి కావచ్చు. డెంటల్ టెర్మనాలజీలో దీన్ని టీఎంజే అని పిలుస్తారు. చికిత్స చేయకుండా వదిలేస్తే ఈ ఒఓఏ సమస్యలు అధికమౌతాయి. నొప్పిని తగ్గించడానికి డెంటిస్టులు బైట్ అడ్జస్ట్మెంట్స్ లేదా నైట్ గార్డ్స్ వంటి చికిత్సలను సిఫారసు చేస్తారు. పొడి నోరు.. కొన్ని రకాల హానికారక ఆమ్లాలను నివారించడం, బ్యాక్టీరియాను తొలగించడం ద్వారా మీ నోటిని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.. లాలాజలం. మందులు లేదా ఇతర వ్యాధుల వల్ల తరచుగా నోరు పొడిబారుతుంటే అది అనారోగ్యకారకమే. పొడి నోరు, దంత క్షయం, పంటి కుదుళ్లు అంటువ్యాధుల ప్రమాదాన్ని ఇది పెంచుతుంది. పగిలిన పెదవులు, నోటి మూలల్లో పుండ్లు, గరుకైన నాలుక, ఆహార పదార్థాలను మింగడంలో ఇబ్బంది కలిగించడం వంటి సమస్యలు తలెత్తుతాయి. నోటి పుండ్లు.. అప్పుడప్పుడు పుండ్లు సాధారణం, కానీ నిరంతరంగా అవి వస్తోండటం లేదా నయం కాని గాయాలు, అంటువ్యాధులు లేదా, కొన్ని అరుదైన సందర్భాల్లో అవి.. నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారి తీయవచ్చు. ఒక పుండు రెండు వారాలకు మించి ఉంటే డాక్టర్ల సలహా తీసుకోవలసిన సమయం ఆసన్నమైనట్టే.

# ఏ వైపున పడుకుంటే గుండెకు మంచిదో తెలుసా, గురక సమస్యకూ చెక్..!!



మనం నిద్రపోయే విధానం మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. నిద్రపోవడం మాత్రమే కాదు, మనం పడుకునే విధానం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిపుణుల ప్రకారం సరైన స్థితిలో నిద్రించడం వల్ల అనేక రకాల సమస్యల ను తగ్గించుకోవచ్చు. శరీరానికి నిద్ర ఎంత అవసరమో.. అదే విధంగా ఆరోగ్యకరంగా సరైన స్థితిలో నిద్ర అంతే అవసరం. దీంతో, ఎటువైపు తిరిగి పడుకోవాలి.. దీని ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా నిద్ర పోవటం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అందునా ఎడమ వైపు పడుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుంది. ఈ విధానం ద్వారా జీర్ణ క్రియను మెరుగుపరచడమే కాకుండా, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. ఎడమ వైపు పడుకోవడం వల్ల వెన్ను నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఈ స్థానం మీ వెన్నెముకకు మద్దతు ఇస్తుంది. వీపుపై ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది మీ పేగులు, ప్రేగు కదలికలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కుడి వైపు పడుకోవటం.. లేదా బోర్లా పడుకోవటం ద్వారా జీర్ణక్రియ సరిగా జరగకపోవడం, గాలి నిల్వలు ఏర్పడడం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. మన గుండె ఎడమ వైపున ఉండటం వల్ల గుండె పనితీరుకు మేలు చేస్తుంది. రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండెకు మేలు జరుగుతుంది. ఒత్తిడి తగ్గడంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. రక్త ప్రవాహం మెరుగుపడటం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరా అవుతుంది. ఇది శరీరాన్ని చురుకుగా ఉంచి, అలసట తగ్గిస్తుంది. గురక సమస్య చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. అలసట ఎక్కువగా ఉన్నప్పుడు ఇది సహజంగా వస్తుంది కానీ కొంతమందికి ప్రతిరోజూ ఇదే సమస్యగా మారుతుంది. నిపుణుల ప్రకారం అలాంటి వారు ఎడమ వైపు నిద్రించడం మంచిది. ఈ స్థానం శ్వాస మార్గాలను తెరుచుకునేలా చేస్తుంది. ఫలితంగా గాలి సరిగా ప్రవహించి గురక తగ్గిపోతుంది. ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. అలాగే, ఎడమ వైపు నిద్రించడం కాలేయం, మూత్రపిండాలు, కడుపు పనితీరుకు కూడా మేలు చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ స్థితిలో పడుకోవడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. తప్పు పద్ధతిలో నిద్రించడం వల్ల కలిగే సమస్యలను గుర్తించకపోతే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశముంది. అందువల్ల ఎడమ వైపు నిద్రించే అలవాటు పెంచుకోవడం ద్వారా గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్త ప్రసరణ, వెన్ను ఆరోగ్యం, నిద్ర నాణ్యత అన్నీ మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# ఏ వైపున పడుకుంటే గుండెకు మంచిదో తెలుసా, గురక సమస్యకూ చెక్..!!

మనం నిద్రపోయే విధానం మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. నిద్రపోవడం మాత్రమే కాదు, మనం పడుకునే విధానం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిపుణుల ప్రకారం సరైన స్థితిలో నిద్రించడం వల్ల అనేక రకాల సమస్యల ను తగ్గించుకోవచ్చు. శరీరానికి నిద్ర ఎంత అవసరమో.. అదే విధంగా ఆరోగ్యకరంగా సరైన స్థితిలో నిద్ర అంతే అవసరం. దీంతో, ఎటువైపు తిరిగి పడుకోవాలి.. దీని ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా నిద్ర పోవటం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అందునా ఎడమ వైపు పడుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుంది. ఈ విధానం ద్వారా జీర్ణ క్రియను మెరుగుపరచడమే కాకుండా, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. ఎడమ వైపు పడుకోవడం వల్ల వెన్ను నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఈ స్థానం మీ వెన్నెముకకు మద్దతు ఇస్తుంది. ప్రేగు కదలికలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కుడి వైపు పడుకోవటం.. లేదా బోర్లా పడుకోవటం ద్వారా జీర్ణక్రియ సరిగా జరగకపోవడం, గాలి నిల్వలు ఏర్పడడం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. మన గుండె ఎడమ వైపున ఉండటం వల్ల గుండె పనితీరుకు మేలు చేస్తుంది. రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండెకు మేలు జరుగుతుంది. ఒత్తిడి తగ్గడంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.రక్త ప్రవాహం మెరుగుపడటం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరా అవుతుంది. ఇది శరీరాన్ని చురుకుగా ఉంచి, అలసట తగ్గిస్తుంది. గురక సమస్య చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. అలసట ఎక్కువగా ఉన్నప్పుడు ఇది సహజంగా వస్తుంది కానీ కొంతమందికి ప్రతిరోజూ ఇదే సమస్యగా మారుతుంది. నిపుణుల ప్రకారం అలాంటి వారు ఎడమ వైపు నిద్రించడం మంచిది. ఈ స్థానం శ్వాస మార్గాలను తెరుచుకునేలా చేస్తుంది. ఫలితంగా గాలి సరిగా ప్రవహించి గురక తగ్గిపోతుంది. ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. అలాగే, ఎడమ వైపు నిద్రించడం కాలేయం, మూత్రపిండాలు, కడుపు పనితీరుకు కూడా మేలు చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ స్థితిలో పడుకోవడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. తప్పు పద్ధతిలో నిద్రించడం వల్ల కలిగే సమస్యలను గుర్తించకపోతే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశముంది. అందువల్ల ఎడమ వైపు నిద్రించే అలవాటు పెంచుకోవడం ద్వారా గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్త ప్రసరణ, వెన్ను ఆరోగ్యం, నిద్ర నాణ్యత అన్నీ మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# యాపిల్ సైడర్ వెనిగర్ బీపీ, డయాబెటిస్ బాధితులకు దివ్యౌషధం - ఈ జాగ్రత్తలతో..!!

యాపిల్ సైడర్ వెనిగర్. దీంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు. యాపిల్ పండ్లను పులియబెట్టి యాపిల్ సైడర్ వెనిగర్‌ను తయారు చేస్తారు. ఇది అనేక పోషకాలను, ఔషధ విలువలను కలిగి ఉంటుంది. మనకు అనేక లాభాలను అందిస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో అసిటిక్ యాసిడ్ ప్రధాన సమ్మేళనంగా ఉంటుంది. ఇది మనకు ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తుంది. బీపీ, డియాబెటిక్ నియంత్రణలోనూ మేలు చేస్తుంది. అయితే, వినియోగంలో మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అధికంగా బరువు ఉన్నవారు కూడా దీన్ని తీసుకుంటే మేలు జరుగుతుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ దీన్ని తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. యాపిల్ సైడర్ వెనిగర్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. మరిన్ని కనుగొనండి సినిమా వార్తా సేవలు జిల్లా వార్తా సేవలు లైఫ్ స్టైల్ గైడ్ క్రీడా విశ్లేషణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఇక, యాపిల్ సైడర్ వెనిగర్ అంటే పులిసిన ఆహారం. కనుక ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది ప్రో బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ లో ఆమ్లత్వం అధికంగా ఉంటుంది. కనుక దీన్ని నేరుగా తాగకూడదు. నీటితో కలిపి తాగాల్సి ఉంటుంది. దంతాలకు ఇది తగలకుండా తాగాల్సి ఉంటుంది. లేదంటే దంతాలపై ఉండే ఎనామిల్ పొర దెబ్బ తినే అవకాశాలు ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నేరుగా తాగితే ఆహార నాళంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. కనుక కచ్చితంగా నీటితో కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజుకు 15 నుంచి 30 ఎంఎల్ మోతాదులో తీసుకోవచ్చు. ఉదయం అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాల్సి ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ రోజంతా నియంత్రణలో ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నెమ్మదిగా తాగాలి. ఒకేసారి తాగేయకూడదు. ఇలా యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.





సినిమా



# కాంతార1 కోసం రిషబ్ భారీ ప్లాన్



: సినీ ఇండస్ట్రీలో ఎంతో మంది నటీనటులు పలు విషయాల్లో చాలా డెడికేషన్ తో ఉంటూంటారు. డైట్ దగ్గర నుంచి, వర్కవుట్ వరకు ప్రతీ విషయంలోనూ ఎంతో కేర్ తీసుకుంటారు. కొన్ని రకాల సినిమాలు చేసేటప్పుడు దాని కోసం తమ ఆహారపు అలవాట్లను కూడా మార్చుకుంటారు. ఇప్పుడు కన్నడ నటుడు రిషబ్ శెట్టి కూడా అలానే చేశారు. అక్టోబర్ 2న కాంతార1 రిలీజ్ కన్నడ నుంచి రాబోతున్న భారీ సినిమాల్లో కాంతార: చాప్టర్1 కూడా ఒకటి. కన్నడ నటుడు, డైరెక్టర్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా తెరకెక్కింది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమాను హోంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్ తో నిర్మించగా, కాంతార చాప్టర్1 అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాంతార క్లైమాక్స్ కంటే మరింత పవర్‌ఫుల్‌గా.. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అందులో భాగంగానే రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేయగా, ఆడియన్స్ నుంచి ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న రిషబ్ శెట్టి కాంతార చాప్టర్1 గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకున్నారు. అందులో భాగంగానే కాంతార క్లైమాక్స్ కంటే ఈ సినిమా క్లైమాక్స్ మరింత పవర్‌ఫుల్ గా ఉంటుందని ఆయన వెల్లడించారు. కాంతార1లోని ఓ స్పెషల్ సీన్ లైఫ్ లాంగ్ గుర్తుండిపోతుందని, భాషతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరూ ఆ సీన్ గురించి మాట్లాడతారని, డైరెక్టర్లు, నిర్మాతలు, టెక్నికల్ టీమ్ అంతా దాన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకుంటారని ఊరిస్తున్నారు రిషబ్. ఆయన చెప్పున్న దాన్ని బట్టి చూస్తుంటే కాంతార చాప్టర్1లో రిషబ్ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. చెప్పులు వేసుకోలేదు.. మాంసాహారం ముట్టుకోలేదు ఈ మూవీలో దేవుడికి సంబంధించిన సీన్స్ ను చేసేటప్పుడు తాను కొన్ని కఠిన నియమాలను కూడా పాటించినట్టు రిషబ్ శెట్టి చెప్పుకొచ్చారు. ఆ టైమ్ లో చెప్పులు వేసుకోకుండా, ఎలాంటి మాంసాహారాన్ని ముట్టుకోకుండా ఉన్నానని, తనకు దేవునిపై నమ్మకమెక్కువని, అలా అని వేరే వారిని ఈ విషయంలో ఒత్తిడి చేయనని, ఎవరి ఇష్టం వారికుంటుందని, ఎవరి నమ్మకం వారిదని ఆయన అన్నారు.



# సంచలన ఫ్రాంచైజీలో నేషనల్ క్రష్!

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నారాంటే? నార్త్ లో అమ్మడి డిమాండ్ ఎలా ఉందో అద్దం పడుతుంది. రష్మిక కూడా ఎక్కడా కంగారు పడకుండా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఇవాళ్లి నిర్ణయాలే రేపటి భవిష్యత్ గా భావించి సరైన కథలు అయితేనే కమిట్ అవుతుంది. లేదంటే నిర్మొహమాటంగా నో చెబుతుంది. తాను పారితోషికం కోసం పనిచేసే నటిని కాదని నిర్మాతలకు తెలివిగా సంకేతాలు పంపిస్తుంది. తాను ఏ సినిమా కమిట్ అయినా అందులో తప్పని సరిగా స్టార్లు కూడా యాడ్ అయ్యేలా చూసుకుంటుంది. ప్రస్తుతం 'తామ్మా', 'కాక్ టెయిల్ 2 షూటింగ్ లతో బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా సంచలన ఫ్రాంచైజీ 'దోస్తానా ' లో హీరోయిన్ గా అమ్మడికి అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. విక్రాంత్ మాస్సే కథానాయకుడిగా కరణ్ జోహార్ ప్రతిష్టాత్మకంగా దోస్తానా 2 ని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ లో ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తొలుత ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ ని హీరోగా తీసుకుని అటుపై అతడిని తప్పించి విక్రాంత్ కు అవకాశం ఇచ్చారు. కార్తీక్ ని అనూహ్యంగా కరణ్ తప్పించడం అప్పట్లో పెద్ద సంచలనంగానే మారింది. ంతో మరోసారి నెపోటిజం అంశం చర్చకొచ్చింది. అలాంటి పరిస్థితుల్లో విక్రాంత్ ఈ ప్రాజెక్ట్ కు హీరోగా ఎంపికయ్యాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందులో హీరోయిన్ కోసం రకరకాల పేర్లు పరిశీలించారు కరణ్ అండ్ కో. కానీ ఎవ్వర్నీ ఇంత వరకూ ఫైనల్ చేయలేదు. తాజాగా రష్మిక మందన్నానను కరణ్ అప్రోచ్ అయి విషయం చెప్పినట్లు..అందుకు



రష్మిక కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. తుది నిర్ణయం చెప్పడానికి మాత్రం కొంత గడువు కావాలని కోరిందిట. అందుకు కరణ్ కూడా ఒకే చెప్పినట్లు సమాచారం. ట్రెండింగ్ లో ఉన్న నటీనటుల్ని టార్గెట్ చేయడం కరణ్ ప్రత్యేకత. అందుకోసం ఎలాంటి వ్యూహాలైనా వేసి తన దారికి తెచ్చుకోవడంలో కరణ్ స్పెషలిస్ట్. అయితే తెలుగు దర్శకుల విషయంలో ఆయన స్ట్రాటజీ వర్కౌట్ అవ్వ లేదు. ప్రస్తుతం రష్మిక కూడా సీరియస్ గా బాలీవుడ్ కెరీర్ పై దృష్టి పెట్టడంతో 'దోస్తానా 2' కి ఎలాంటి అడ్డకులు చెప్పే అవకాశం లేదు. 15 ఏళ్ల క్రితం రిలీజ్ అయిన 'దోస్తానా'కి సీక్వెల్ కాబట్టి క్రేజీ ప్రాజెక్ట్ ను వదులుకోదని అభిమానులు భావిస్తున్నారు.

# నందమూరి తమన్ కాస్త కొణిదెల తమన్!

సంగీత దర్శకుడు ూూ తమన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. డ్రమ్మర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఆయన.. ఇప్పుడు తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. తనదైన టాలెంట్ తో దూసుకుపోతున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తూ సూపర్ హిట్స్ అందుకుంటున్నారు. 2009లో మళ్లీ మళ్లీ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన తమన్.. ఇప్పటి వరకు తన కెరీర్‌లో తెలుగు, తమిళం, కన్నడ సహా వివిధ భాషల్లో 100 కి పైగా చిత్రాలకు వర్క్ చేశారు. అయితే టాలీవుడ్ లో మాత్రం తమన్ ఎనలేని గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ సినిమాలకు వర్క్ చేసి ఓ రేంజ్ లో మెప్పించారు. ఉన్న సంగతి తెలిసిందే. నటసింహం డిక్టేటర్, అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలకు తమన్ స్వరాలు అందించారు. ఆయా సినిమాల విజయంలో తమన్ మ్యూజిక్ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఃఉఓ కు విదేశీ సౌండ్ సిస్టమ్ లు కూడా బ్లాస్ట్ అయ్యాయి. ఇప్పుడు అఖండ–2కు కూడా ఆయనే వర్క్ చేస్తున్నారు. దీంతో తమన్ ను నందమూరి తమన్ అని పిలుస్తుంటారు ఫ్యాన్స్. ఆయనకు నందమూరి తమన్ అనే ట్యాగ్ ను ఇచ్చేశారు. రీసెంట్ గా బాలయ్య కూడా అదే విషయాన్ని తెలిపారు. అంతే కాదు.. నందమూరి ఫ్యామిలీ ఈవెంట్స్ లో తమన్ కనిపిస్తున్నారు. అంతలా బాలకృష్ణ ఫ్యామిలీతో తమన్ కు మంచి అనుబంధం ఏర్పడిందనే చెప్పాలి. అయితే ఇప్పుడు తమన్.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సినిమాకు ఆయన మెయిన్ పిల్లర్ అనే చెప్పాలి. యాక్షన్ సీక్వెన్స్ కు తమన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ తెప్పించిందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. కొన్ని సీన్స్ అయితే థియేటర్స్ లో కేరింతలు.. ఈలలే ఈలలు. దీంతో ఓజీ మూవీ ఫ్యాన్స్ కు బాగా నచ్చిందంటే ముఖ్య కారణం తమనే. అందుకే ఇప్పుడు.. కొణిదెల తమన్ ను పిలుచుకుంటున్నారు. తమ అభిమాన హీరో సినిమాకు అంతా క్వాలిటీ అండ్ బెస్ట్ అవుట్ పుట్ ఇచ్చినందుకు ఆ ట్యాగ్ ఇచ్చుకుంటున్నారు. దీని బట్టి చూస్తే.. ఫ్యాన్స్ ఎమోషన్స్ కు అంతే లేదని చెప్పాలి. తమ అభిమాన హీరోకు సరైన హిట్ ఇస్తే చాలు.. వాళ్లను ప్రశంసలతో ముంచెత్తుతుంటారు. నెత్తిన పెట్టుకొని తమ అభిమానాన్ని చూపుతుంటారని అర్థమవుతుంది. అసలే అనిరుధ్ డామినేషన్ పెరుగుతున్న సమయంలో తమన్ ఇచ్చిన ఃఉఓ అతనికి మరో ఐదేళ్ళ వరకు బూస్ట్ ఇస్తుందని చెప్పవచ్చు. ఇదివరకే పవన్ తో తమన్ వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో సినిమాలకు వర్క్ చేశారు. కానీ ఆ సినిమాలకంటే ూఉ కి ఇచ్చిన ట్రాక్ ది బెస్ట్ అనే మాట వినిపిస్తోంది. ఇక రానున్న రోజుల్లో తమన్ ఇంకా ఎలాంటి సౌండ్స్ ఇస్తాడో చూడాలి.




# హాయ్ నాన్న డైరెక్టర్.. వెయిటింగ్ తప్పదా..?

టాలీవుడ్ కి టాలెంటెడ్ డైరెక్టర్స్ ని పరిచయం చేస్తున్నాడు న్యాచురల్ స్టార్ నాని. అదేంటో వేరే వాళ్లకు నానిలా ఎందుకు సాధ్యపడట్లేదు అన్నది తెలియదు కానీ.. ఎవరైనా కొత్త దర్శకుడు కథ చెప్పగానే నాని తన ఇన్ పుట్స్ ఇచ్చి ఆ సినిమా తీసి సూపర్ హిట్ కొట్టేస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో దసరానే కాదు శౌర్యువ్ తో హాయ్ నాన్న లాంటి ఎమోషనల్ సినిమాను కూడా నాని జడ్జ్ చేసిన విధానం ఇంప్రెస్ చేస్తుంది. తొలి సినిమా నానితో తీసి సక్సెస్ అందుకున్న డైరెక్టర్స్ నెక్స్ట్ సినిమా కూడా నానినే కావాలని అంటున్నారు. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా.. ఆల్రెడీ శ్రీకాంత్ ఓదెల దసరా తర్వాత మళ్లీ నానితోనే ది ప్యారడైజ్ చేస్తున్నాడు. నెక్స్ట్ ఆ లిస్ట్ లో హాయ్ నాన్న డైరెక్టర్ శౌర్యువ్ ఉన్నట్టు తెలుస్తుంది. హాయ్ నాన్న సినిమాతో నానికి ఒక సూపర్ ఎమోషనల్ రైడ్ లాంటి మూవీ ఇచ్చాడు శౌర్యువ్. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత శౌర్యువ్ అసలైతే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో సినిమా చేస్తాడన్న డిస్కషన్ నడిచింది కానీ అదేమి జరగలేదు. హాయ్ నాన్న డైరెక్టర్ తన సెకండ్ మూవీ కూడా నానితో చేయాలని ఫిక్స్ అయ్యాడు. నాని ది ప్యారడైజ్ సినిమా పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత ఓజీ డైరెక్టర్ సుజీత్ తో నాని సినిమా లైన్ లో ఉంది. ఓజీ రిలీజ్ హంగామాలో ఉన్న సుజీత్. ఈ బజ్ పూర్తయ్యాక ఆ సినిమా మొదలు పెడతాడు. ఒకవేళ శౌర్యువ్ కథ నచ్చినా కూడా నాని కోసం ఎలా లేదన్నా ఏడాది దాకా వెయిట్ చేయక తప్పదు. శౌర్యువ్ ఇమేజ్ ని కాపాడుకుంటే.. మరి నాని కోసం రెండేళ్లు శౌర్యువ్ వెయిట్ చేస్తాడా లేదా మరొక హీరోకి వెళ్తాడా అన్నది చూడాలి. శౌర్యువ్ ఫస్ట్ సినిమాతోనే తన డైరెక్షన్ టాలెంట్ చూపించాడు కాబట్టి అతనితో యువ హీరో చేసినా సరే అదే రేంజ్ రిజల్ట్ ఆశిస్తారు. మరి శౌర్యువ్ఆ ఇమేజ్ ని కాపాడుకుంటే బెటర్ అని చెప్పొచ్చు. నాని శౌర్యువ్ ప్రాజెక్ట్ లేట్ అవ్వొచ్చేమో కానీ ఈసారి ఈ కాంబినేషన్ సినిమా కూడా వేరే లెవెల్ ప్లానింగ్ ఉందట. నాని కోసం తన డైరెక్టర్స్ అంతా కూడా మళ్లీ అద్భుతమైన కథలతో వస్తున్నారు. నాని తో శ్రీకాంత్, శౌర్యువ్ రెడీ అవుతుండగా మిగతా డైరెక్టర్స్ కూడా నాని కోసం పోటీ పడుతున్నారు.

# అనగనగా ఒకరాజు టీజర్ బ్లాస్ట్..!

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జోడీగా మారి డైరెక్షన్ లో వస్తున్న సినిమా అనగనగా ఒక రాజు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చున్ ఫోర్ మూవీస్ బ్యానర్ లు కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా సన్క్రాంతి ప్రోమో రిలీజైంది. జ్యువెలరీ యాడ్ స్పూఫ్ తో అనగనగా ఒక రాజు లేటెస్ట్ టీజర్ చేశారు. ఒంటినిండా బంగారంతో మీనాక్షి జ్యువెలరీ యాడ్ కి చెప్పినట్టుగా డైలాగ్స్ చెబుతుంది. ఆమె అలా చెప్పడం ప్రారభించగానే కట్ కట్ అంటూ నవీన్ వచ్చి సినిమా సంక్రాంతి రిలీజ్ అని చెప్పమని అంటాడు. ! నవీన్ మీనాక్షి కాంబినేషన్.. మీనాక్షి మళ్లీ అనగనగా ఒకరాజు సంక్రాంతి రిలీజ్ అని చెప్పి మళ్లీ జ్యువెలరీ గురించి చెబుతుంది. ఐతే వెంటనే ఆ జ్యువెలరీ తనకు మార్చుకుని ఇప్పుడు చెప్పమని అంటాడు నవీన్. అప్పుడు అనగనగా ఒకరాజు సినిమా సంక్రాంతికి వస్తుంది. జనవరి 14న రిలీజ్ అని చెబుతారు. నవీన్ మళ్లీ జువెలరీ గురించి చెప్పబోతాడు. ఫైనల్ గా సినిమా సంక్రాంతికి వస్తుందనే విషయాన్ని ఇంత ఫన్నీగా చెప్పారు. నవీన్ మీనాక్షి కాంబినేషన్ అదిరిపోయేలా ఉంది. ఇక ఈ సంక్రాంతి పోర్మోలోనే కొన్ని షాట్స్ లో సినిమా ఏ రేంజ్ లో ఎంటర్టైన్ చేయబోతుంది అన్నది చూపించారు. నవీన్ పొలిశెట్టి నుంచి రాబోతున్న మరో సూపర్ ఎంటర్టైనర్ సినిమాగా అనగనగా ఒకరాజు వస్తుంది. ఈ సినిమాకు మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతిరత్నాలుతో సూపర్ హిట్ అందుకున్న నవీన్ పొలిశెట్టి నెక్స్ట్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో ఇంప్రెస్ చేశాడు. ఇక నెక్స్ట్ రాబోతున్న అనగనగా ఒకరాజు సినిమాతో మరోసారి తన కామెడీతో మెప్పించాలని చూస్తున్నాడు. సినిమా ప్రోమోలోనే నవ్వుల జల్లులు కురిపించేలా ఉంది. రాబోయే సంక్రాంతికి యూత్, ఫ్యామిలీస్, క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఈ సినిమా వస్తుందని చెప్పొచ్చు. సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్, ప్రభాస్ రాజా సాబ్ వస్తున్నాయి. వాటితో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒకరాజు రిలీజ్ ఫిక్స్ చేశారు. మరి ఈ ఫైట్ లో ఏ సినిమా ఏమేరకు ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తుందో చూడాలి సంక్రాంతికి ఎన్ని సినిమాలు వచ్చినా దేనికి దానికే స్పెషల్ క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా స్టార్ సినిమాలే కాదు ఫ్యామిలీ అంతా చూసే సినిమాలు కూడా ఆ సీజన్ లో సూపర్ హిట్ అవుతాయి. అనగనగా ఒకరాజు సినిమా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తే మాత్రం మంచి విజయం అందుకునే ఛాన్స్ ఉంటుంది.



# రెవిన్యూ ఉద్యోగులకు క్రీడా సామాగ్రి కోసం రూ 1.50 లక్షల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్



నంద్యాల(విజయసారథి):అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీలలో జరగనున్న 7వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా సాంస్కృతికోత్సవాలలో పాల్గొనబోయే నంద్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల కోసం జిల్లా కలెక్టర్ రూ.1,50,000/- ల చెక్కును ఏపిఆర్ఎస్ఏ నంద్యాల జిల్లా కార్యవర్గానికి అందజేశారు.రెవెన్యూ సిబ్బంది క్రీడలకు అవసరమైన మెటీ రియల్, స్పోర్ట్స్ కిట్స్ కొనుగోలు మరియు ఇతర ఏర్పాట్ల కోసం ఈ ఆర్థిక సహాయం అంద జేయడం పట్ల జిల్లా రెవెన్యూ కుటుంబ సభ్యులందరూ కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుభాకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, ముఖ్యంగా అశక్తి కలిగిన సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకుని ఈ క్రీడల్లో పాల్గొనడానికి సమాయత్తం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కామేశ్వర రెడ్డి, ఏపిజేఏసీ జిల్లా చైర్మన్ ఁ ఏపిఆర్ఎస్ఏ జిల్లా కార్యదర్శి రామచంద్ర రావు, ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి శూలం విజయ శేఖర్, జిల్లా సహాధ్యక్షులు పత్తి సత్య శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి నాగరాజు, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి రామాసంజీవ రావు, గౌరవ సలహాదారు రవీంద్ర ప్రసాద్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే పద్ధతులపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయసారథి):జిల్లాలోని భూముల్లో కార్బన్ కంటెంట్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే అంశంపై నాబార్డ్ డిడి, డ్వామా పిడి, సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో భూముల్లో కార్బన్ శాతం పెంపుపై చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లాలో భూముల్లో సగటు కార్బన్ కంటెంట్ 0.3 శాతం మాత్రమే ఉందని, దీన్ని కనీసం 0.75 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆమె సూచించారు. కార్బన్ కంటెంట్ పెంపు కోసం సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, సంవత్సరంలో 365 రోజుల పాటు పంటల సాగు, పంట అవశేషాలను భూమిలో కలపడం వంటి చర్యలు రైతులు చేపట్టాలని సూచించారు. బయోచర్ (బొగ్గు పొడి) వాడకం కూడా భూమి నాణ్యతను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. రైతుల పొలాల్లో టిష్యూ వెదురు కలపను విస్తృతంగా పెంచడం ద్వారా బయోచర్ తయారీకి అవసరమైన ముడి



పదార్థం సులభంగా లభిస్తుందని, దీనివల్ల భూముల్లో కార్బన్ శాతం పెరగడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని తెలిపారు.నాబార్డ్ డీడీ కార్తికేయ మాట్లాడుతూ, వెదురు కలప పెంపుకు అనువైన భూములను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేసే దిశగా ఇప్పటికే పరిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, సంబంధిత వ్యవసాయ అనుబంధ రంగ శాఖలతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జిల్లాలో భూమి నాణ్యతను పెంచడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రైతులకు ఆర్థిక లాభాలు కలిగించడం వంటి అంశాల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి త్వరితగతిన అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నాబార్డ్ డీడీఎం కార్తికేయ, డ్వామా పీడీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పర్యాటకానికి చిరునామాగా విశాఖను తీర్చిదిద్దుతాం

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## వీడియో, ఫోటో గ్రఫీ పోటీల్లో విజేతలకు, కళాకారులకు బహుమతులు అందజేత

## హోటల్స్, మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.. 100 మంది రక్తదానం



విశాఖపట్టణం(విజయసారథి):డొమెస్టిక్ పర్యాటకంతో పాటు, అంతర్జాతీయ పర్యాటకానికి చిరునామాగా విశాఖను తిర్చిద్దేందుకు అవిరళ కృషి చేస్తున్నామని, ఇప్పటికే ఎన్నో రకాల అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పలు అంశాలపై మాట్లాడారు. విశాఖను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, పర్యాటకానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. డబుల్ డెక్కర్ బస్సు, యూహెచ్3హెచ్ మ్యూజియం, యాత్రీ నివాస్ పునఃప్రారంభం తదితర నూతన ప్రాజెక్టులను ఇటీవల అందుబాటులోకి





తీసుకొచ్చామని గుర్తు చేశారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే విధంగా బీచ్ కారిడార్లో పలు రకాల వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పర్యాటక శాఖ పరిధిలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని, మరిన్ని హోటళ్లు, రిసార్టులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా కొన్నింటికి భూ కేటాయింపులు కూడా జరిగాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, దిగువ దక్షిణాంధ్ర ప్రాంతాలను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు.ఏపివిశాఖ కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా యంత్రాంగం కూడా తదనుగుణంగా చర్యలు చేపడుతోందని వివరించారు. రెండు మూడు సంవత్సరాల్లో పర్యాటకంగా వినూత్న ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని, విశాఖ రూపురేఖలు మరింత మారిపోతాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో విశాఖపట్టణం కేంద్రంగా పలు విశేష కార్యక్రమాలు జరుగుతాయని వాటిలో భీమిలి ఉత్సవ్, విశాఖ ఉత్సవ్ ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వచ్చే ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, విశాఖ పరేడ్ జరుగుతాయన్నారు. ఇటీవల జరిగిన ఫుడ్ ఫెస్టివల్ మాదిరిగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఏఏకార్యక్రమంలో భాగంగా ఇటీవల నిర్వహించిన వీడియో, ఫోటో గ్రఫీ పోటీల్లో విజేతలకు, వివిధ వేదికల కళాకారులను, హోటల్, మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులను, రక్తదాతలను కలెక్టర్ అభినందించారు. దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను, బహుమతులను అందజేశారు. వీడియోగ్రఫీ పోటీల్లో ప్రథమ స్థానంలో అన్మోల్ నిలవగా, ద్వితీయ స్థానంలో కిరణ్ తుమ్మల, తృతీయ స్థానంలో నివేదిత నిలిచారు. ఫోటో గ్రఫీ పోటీల్లో ప్రథమ స్థానంలో దీపక్, ద్వితీయ స్థానంలో మోనిక, తృతీయ స్థానంలో నవాజ్ నిలిచారు. వీరికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశాంసా పత్రాలు అందజేశారు. ఫోటోగ్రఫీలో భార్గవ్ రాజు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్డ్రన్ ఎరీనా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. 100 మంది దాతలు రక్తదానం చేసి స్ఫూర్తిని నింపారు. వారిని, సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులను అభినందిస్తూ వారితో జిల్లా కలెక్టర్ బృంద చిత్రాలు దిగారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి జె. మాధవి, డీవీఎం జగదీశ్, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఇతర అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు(విజయసారథి):స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా చౌక దుకాణల్లో సరుకులను సులభతరంగా తీసుకోవచ్చని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని గ్రామ సచివాలయంలో రేషన్ కార్డుదారులకు ఆయన స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం అందులో భాగంగా స్మార్ట్ కార్డులను అందజేస్తుందన్నారు.ఇప్పటి వరకు వేలి ముద్రలు పడక రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని, ఇప్పుడు వేలి ముద్రలు పడకపోయిన స్మార్ట్ కార్డును స్కాన్ చేసి సరుకులు తీసుకోవచన్నారు.ఏటీఏం కార్డు తరహాలో ఉండే ఈ స్మార్ట్ కార్డులో కార్డు దారుడి ఫోటోతో పాటు కుటుంబ సభ్యులు, ప్రభుత్వ గుర్తింపు ముద్ర మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉద్యమ ఆధార్ ఎంతో అవసరం



కిర్లంపూడి(విజయసారథి):మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉద్యమ ఆధార్ ఎంతోగానో దోహదపడుతుందని జిల్లా నాన్ పామ్ ఏపిఎం, పి. విజయలక్ష్మి అన్నారు. శనివారంమండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మహిళలకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు బ్యాంకు రుణాలను తీసుకుని వివిధ వ్యాపారాలు నిర్వహించి, మహిళా ఆర్థిక సాధికారత సాధించడమే కాకుండా, మహిళా వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. తీసుకున్న రుణాలను వాయిదాల రూపంలో బ్యాంకులకు తిరిగి సక్రమంగా చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్, ఎస్ సత్య,సి సి లు బుల్లియ్య, లోవరాజు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.


# శ్రీవారి లయ సిబ్బందికి వస్త్రాలు

## అందచేసిన వేమిరెడ్డి దంపతులు

తిరుమల,సెప్టెంబర్27:శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు శనివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు వస్త్ర బహుమానం అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడు చేతుల మీదుగా వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్టు- చెప్పారు. స్వామివారి కృపతో సిబ్బందికి వస్త్ర బహుమానం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## స్వామికి డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారం



తిరుమల,సెప్టెంబర్27: శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు-, రోజామాలల అలంకారంతో



స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్ల తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేద పండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనం తో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి దిశగా ఏపీ వెళ్తోంది

## విజయవాడ దుర్గమ్మ దర్శనం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి.

## జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలిసి అమ్మవారి దర్శనం

## అమ్మవారి కృపాకటాక్షాలతో అనంతపురాన్ని అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే

విజయవాడ/అనంతపురం(విజయసారథి):ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపిస్తున్నారని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ దుర్గమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సన్నిహితులతో కలిసి శనివారం తెల్లవారుజామున శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.




# నీతి, నిజాయితికి నిలువుటద్దం - ఢిల్లీ రాజకీయాలనే శాసించిన మేధావి కోట్ల విజయభాస్కరరెడ్డి

## సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష



కర్నూలు(విజయసారథి):నీతి, నిజాయితీకి నిలువుటద్దం స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి అని సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ కోట్ల విజయభాస్కర రెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా జిలానీ భాష మాట్లాడుతూ కోట్ల విజయ భాస్కర రెడ్డి జిల్లాపరిషత్ చైర్మన్ గా, శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన మహానేత అని నీతి నిజాయితీకి నిలువుటద్దం శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి విలువలకు, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి రాజకీయం చేశాడని" జిలాని భాష ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ని మీ మంత్రివర్గంలో నిజాయితీగల మంత్రులు ఉన్నారా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు రాజీవ్ గాంధీ సమాధానమిస్తు అవును మా మంత్రివర్గంలో కోట్ల విజయభాస్కరెడ్డి లాంటి నిజాయితీ పరులున్నారని చెప్పడం ఆయనకు కోట్ల మీద ఉన్న నమ్మకం ఎలాంటిదో అర్థమవుతోందని కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే పేద ప్రజలకు కిలో రెండు రూపాయలకు బియ్యం పంపిణీ చేసిన ఘనత ఆయనదేనని కోట్ల ఎంతో మంది నిరుద్యోగులకు చిన్న పేపర్ ముక్క ద్వారా సిఫారసు చేసి ఉద్యోగాలు ఇప్పించాడని కర్నూలు జిల్లా నందలి ప్రతి గ్రామంలో నాయకుల కార్యకర్తల పేర్లు గుర్తు పెట్టుకుని పేరుపెట్టి పిలిచేవారని ఢిల్లీ రాజకీయాలను శాసించిన ఘనత కోట్ల కి దక్కుతుందని కర్నూలు జిల్లా పేరును ఢిల్లీ స్థాయిలో నిలిపిన ఘనత స్వర్గీయ కోట్ల విజయ భాస్కర రెడ్డి కే దక్కుతుందని సుధాకర్ బాబు కోట్ల విజయభాస్కర రెడ్డి సేవలను కొనియాడారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయ భాస్కర రెడ్డి కాంస్య విగ్రహమునకు మరియు పార్టీ కార్యాలయంలో కోట్ల విజయ భాస్కర రెడ్డి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, డిసిసి మాజీ కార్యదర్శి బి సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు, ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల భద్రత గౌరవం కొరకు నమస్తే పథకం




తిరుపతి(విజయసారథి):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాం" అంటే భారత ప్రభుత్వం యొక్క నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకం అని అర్థం, ఇది పారిశుద్ధ్య కార్మికుల భద్రత మరియు గౌరవాన్ని పెంపొందించడానికి రూపొందించబడింది. నమస్తే ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ మంజునాథ్ గౌడ్, పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ మోహనకృష్ణ, నవజీవన ఆర్గనై?సేషన్ నుంచి డాక్టర్.జి. వి. సుబ్రహ్మణ్య బాబు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ఉన్న స్క్రాప్ షాపుల యజమానుల అందర్ని నమస్తే ప్రోగ్రాం లో నమోదు చెయ్యాలని పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ తో చర్చించడం జరిగింది. ఈ నమస్తే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్టణంలో వేస్ట్ పికర్స్ చెత్త కుప్పల్లో, రోడ్లు పక్కన మరియు ఇతర ప్రాంతాల్లో కొంతమంది జీవన ఉపాధి కోసం ప్లాస్టిక్ బాటిల్స్, ఇనుప వస్తువులను మరియు ప్లాస్టిక్ వస్తువులను సేకరించి వాళ్ల జీవన ఉపాధి కోసం స్క్రాప్ షాపుల వద్దకు వెళ్లి అమ్మడం జరుగుతుంది అలాగే రాగ్ పికర్స్ వీరు వీధుల్లో రోడ్డు పక్కన మరియు ఇతర ప్రాంతాల్లో బట్టలు, గోనెలు వంటి వ్యర్థాలను సేకరించి స్క్రాప్ కొట్టులకి అమ్మి జీవనోపాధి కొనసాగిస్తుంటారు. వీరి కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా జీవనాన్ని కొనసాగించిన కార్మికులను సురక్షితమైన, భద్రత కొరకు మరియు గౌరవప్రదంగా గుర్తించి మురికి కాలువల్లో చెత్తకుప్పల్లో మరియు పెద్ద పెద్ద డ్రైనేజీల్లో ఇలా ప్రమాదకరమైన పనులను తగ్గించి యాంత్రిక (మెకనైజ్డ్) పద్ధతులను ప్రోత్సహించడం వీరికి తగిన శిక్షణ అందించడం ద్వారా వారి పనిని సంస్థగతీకరించడం.వెనకబడి ఉన్న వర్గాల నుండి వచ్చిన చాలామంది పారిశుద్ధ్య కార్మికులకు మేలు చేయడం అనేది ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ పథకం సామాజిక న్యాయం సాధికారిత మంత్రిత్వ శాఖ ద్వారా అమల చేయబడుతుంది.కావున సానిటరీ ఇన్స్పెక్టర్ గారు స్క్రాప్ షాపు యజమానులకు తమ వద్దకు ఇలా రోడ్లపై చెత్త కుప్పల్లో మరియు ఇతర ప్రాంతాల్లో ఏరుకొని వచ్చినా వేస్ట్ పీకర్స్ మరియు రాగ్ పిక్చర్స్ కార్మికులు వచ్చిన వారి బయోడేటా సేకరించి వారి పేరు మరియు అడ్రస్ మున్సిపల్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. స్క్రాప్ యజమానులు తప్పకుండా వారిని గుర్తించి ఆ కార్మికులకు సహాయపడాలని కోరారు.

# తిరుపతి ఐఐటీలో రూ.1250 కోట్లతో అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ప్రారంభించిన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు

## జిల్లా కలెక్టర్

తిరుపతి/ఏర్పేడు(విజయసారథి):ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటీ నందు రూ.1250 కోట్లతో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో గౌ,,భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారనీ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం ఉదయం ఏర్పేడు వద్ద ఉన్న ఐఐటి క్యాంపస్ నందు పలు అభివృద్ధి పనులకు సంబంధించి వర్చువల్ విధానంలో ప్రారంభం చేయుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి, ఐఐటి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి మాట్లాడుతూ ఐఐటి తిరుపతి స్థిరమైన సాంకేతికతలతో కూడిన క్యాంపస్‌లలో తిరుపతి ఐ.ఐ.టి ఒకటని పేర్కొన్నారు. సెమీకండక్టర్లు మరియు శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధన కార్యకలాపాలను గూర్చి తెలిపారు. ప్రాంతీయ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించడానికి ఐఐటి తిరుపతి స్థానికంగా సంబంధిత సవాళ్లను కూడా చేపట్టాలని చెప్పారు. ఐఐటిలకు, ముఖ్యంగా ఐఐటి తిరుపతికి, ఫేజ్ బి అభివృద్ధి కోసం నిధులు కేటాయించినందుకు గౌరవ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఒరిస్సా లోని జార్స్ గూడ నుండి దేశవ్యాప్తంగా 8 ఐఐటీలలో సుమారుగా 11 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారని తెలిపారు. అందులో భాగంగా తిరుపతి నందు గల ఏర్పేడు ఐఐటిలో సుమారు 1250 కోట్లతో ఫేస్ - బి పనులకు ప్రారంభం చేసారని తెలిపారు. ఈ పనులను రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయనున్నామని తెలిపారు. ఈ చేపట్టబోయే పనులతో ఐఐటీలో 3 అకడమిక్ బ్లాక్స్, ఒక మెగా ఇండోర్ ఆడిటోరియం, ఒక ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, రెసిడెన్షియల్ ఫెసిలిటీస్, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ రాబోతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఐఐటి క్యాంపస్ లో 1800 మందికి వసతి సదుపాయం ఉందని, ఈ ఫేస్- బి పనులు 2029 కల్లా పూర్తి చేయ గలిగితే మరో 2650 మంది విద్యార్థులకు వసతి కలగనుందని తెలిపారు. ప్రస్తుతం తిరుపతి ఐఐటీ నందు 8 బీటెక్ కోర్సులు, 15 ఎంటెక్ కోర్సులు , వివిధ పీహెచ్డీ కోర్సులు అందిస్తున్నారని, ఈ పనులు పూర్తయ్యేటప్పటికి మరిన్ని కోర్సులు అందుబాటులోకి రానున్నాయనీ తెలిపారు. ఫేస్- బి నందు జరగున్న పనులు 2029 కల్లా పూర్తి అయ్యి తిరుపతి ఐఐటీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇందులో భాగంగా భారత ప్రధాన మంత్రి ఒరిస్సా లోని జార్జి గూడ నందు శిలాఫలకంను ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజయవాడ నుండి ఈ కార్యక్రమానికి వర్చువల్ ద్వారా పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎస్. రెడ్డి, చీఫ్ ఇంజనీర్-కమ్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,సిపిడబ్ల్యుడి, ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్,ఐఐటి తిరుపతి, బ్రిగేడియర్,కృష్ణ కుమార్, రిజిస్ట్రార్,డీన్‌లు,ఫ్యాకల్టీ, సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి.




నిజామాబాద్(విజయసారథి):బోధన్ నియోజకవర్గంలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి శుక్ర శనివారాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బోధన్,సాలూరు మండలాల114 అంగన్వాడి సెంటర్లకు కుక్కర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు ప్రైవేట్ డాక్టర్లకు రిఫర్ చేస్తూ 40% కమిషన్లు దండుకుంటున్నారని అటువంటి వారిని జైలుకు పంపాలని అన్నారు. రిఫరల్ చేస్తున్నా ఆర్ఎంపీ డాక్టర్లకు చర్యలు తప్పవని హెచ్చరించారు. బోధన్ మండలంలోని అందాపూర్ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు 24 కుటుంబాలకు మండల పరిషత్ కార్యాలయంలో నూతన గృహ పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆముదరవలస మున్సిపాలిటీలో క్రిస్టియన్ మైనారిటీల సమస్యలు పరిష్కరించాలి

ఆముదాలవలస(విజయసారథి):ఆముదలవలస పట్టణంలో షుగర్ ఫ్యాక్టరీ దగ్గర ముస్లిం కాలనీలో ఉన్న ప్రార్థన శిఖరం చర్చిలో శనివారం ఆముదలవలస మున్సిపాలిటీ మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ జి శామ్యూల్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు మండలం మున్సిపాలిటీ నుండి పాస్టర్స్ క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక క్రైస్తవ మైనారిటీల సంఘాల సమస్యలను, ప్రధాన అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 73 లో పూజారిపేట ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత ప్రభుత్వాల్లో ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన ఎటువంటి కార్యచరణ జరగలేదని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ క్రైస్తవ పక్షపాతిగా వారు తప్పనిసరిగా ఈ ప్రభుత్వంలో అభివృద్ధి చుట్టు ప్రహరీ గోడ కట్టించడానికి నిధులు మంజూరు చేయిస్తారని పత్రికాముఖంగా విన్నపము తెలియజేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మరియు తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోసు బాబు దృష్టికి తీసుకుని వెళ్ళినప్పుడు ఈ సమస్యను మైనారిటీ మినిస్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇచ్చారు అని తెలియజసరు. అనంతరం రాష్ట్రం అభివృద్ధి కొరకు కోటమి ప్రభుత్వాన్ని రంగాల్లో అభివృద్ధి పథంగా వెళ్లాలని ప్రార్థించారు కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు జిడి పాల్ ,చంద్రశేఖర్ పట్నాయక్, భీమపాలక జోసఫ్ ,క్రిస్టఫర్ ,రిటైర్డ్ పంచాయతీ సెక్రెటరీ సుభాకర్,బోర్నో, పాస్టర్స్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# బీసీల 42% జీవో విడుదల

హైదరాబాద్(విజయసారథి):బీసీల రిజర్వేషన్ కు లైన్ క్లియర్.స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఈ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ పై బీసీ సంక్షేమ శాఖ జీవో నెంబర్ 9 ని విడుదల చేసింది. డెడికేటెడ్ కమిషన్ సిఫారసు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో నెంబర్ 9ని విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్ లో ఇంటింటి సర్వే ద్వారా విద్యా, సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల, సర్వే నిర్వహించింది.




దీని ఆధారంగా రాష్ట్ర జనాభాలో బిసిలు1,64,09,179 (46.25%,), బీసీ ముస్లింలు 35,76,588(10.08%,),ఎస్సీలు 61,84,319 (17.43%), ఎస్టీలు 37,05,929 (10.45%), ఓసి ముస్లింలు 8,80,424(2.48%)ఇతర ఓసీలు 44,21, 115. (13.31%), ఉన్నట్లు వెల్లడయింది. సుప్రీంకోర్టు మార్గదర్శాల మేరకు బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం భూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసింది ఇంటింటి సర్వే గణాంకాలను అధ్యయనం చేసిన సదరు కమిషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడానికి మార్చిలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించింది. బిల్లులను ఆమోదం కోసం గవర్నర్ కు పంపగా అక్కడ పెండింగ్ లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ఆగస్టు నెలలో మరోసారి అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసింది. తాజాగా రాజ్యాంగంలోనిఆర్టికల్స్ 243-డీ(6),243-టీ(6) ప్రకారం ఆయా రాష్ట్రాలకు ఉన్న అధికారన్ని వినియోగించి తాజాగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఉనీ నినీ: 9ను జారీ చేసింది. పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలు ఈ దిశగా రిజర్వేషన్ల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ఈనెల సెప్టెంబర్ 14,15వ తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సాధికారత సదస్సును విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ ను జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

తిరుపతి(విజయసారథి):ఈ నెల సెప్టెంబర్ 14,15 తేదీలలో పెద్ద ఎత్తున నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరైన పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు ప్రారంభం నుంచి చివరి వరకు ఎక్కడ ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు మరియు శాంతిభద్రతలతో జాతీయ సదస్సును విజయవంతం చేసి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చినందుకు శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్.పి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషన్ మౌర్య, స్థానిక తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలి

### ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి :జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు(విజయసారథి):జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.



వాగులు, వంకల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాహన రాకపోకలు నిలిపివేసి, ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులపైకి మళ్లించాలని తెలిపారు. విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం అయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన అధికారులు రైతులకు పంట నష్టం జరుగకుండా తగిన సలహాలు అందచేయాలని సూచించారు.ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు వర్షాల వల్ల ఏమైనా సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 08518 - 277305 కు ఫోన్ చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com